Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 12

బుధవారం, 19 ఫిబ్రవరి, 2025



## నేడు తెలంగాణ భవన్‌కు కేసీఆర్

ఆరు నెలల తర్వాత పార్టీ కార్యాలయానికి.. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశా నిర్దేశం



హైదరాబాద్: ఆరు నెలల సుదీర్ఘ విరామం తర్వాత బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు రానున్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు జరిగే పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ సమావేశానికి హాజరు కావాలంటూ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు, డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్లు, జెడ్పీ మాజీ చైర్మన్లు కలుపుకొని సుమారు 400 మందికి ఆహ్వానం పంపారు.

## ప్రభుత్వ లక్ష్యం సైబర్ సేఫ్టీలో రాష్ట్రం నంబర్ 1

- సెక్యూర్ బిజినెస్ హబ్‌గానూ మార్చాలి సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రణాళికలు అవసరం
- 1930 హెల్ప్ లైన్ నంబర్‌ను అందరికీ షేర్ చేయాలి
- సైబర్ సెక్యూరిటీ కాన్‌క్లేవ్-2025 ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- త్వరలో కొత్త సెక్యూరిటీ పాలసీ: మంత్రి శ్రీధర్‌బాబు




**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** సైబర్ సేఫ్ స్టేట్‌గా తెలంగాణను మార్చేందుకు అందరం కలిసి పనిచేద్దామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు చ్చారు. సైబర్ నేరాలను అరికట్టడంలో ఏదో ఒక రాష్ట్రం చేసే ప్రయత్నాలు ఫలితాలను ఇవ్వబోవని అభిప్రాయపడ్డారు. దేశంలోనే సైబర్ సేఫ్టీలో రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలపడమే తమ సర్కారు లక్ష్యమన్నారు. నేరాల విధానం వేగంగా మారు తోందని చెప్పారు. సైబర్ క్రైమ్‌ను నియంత్రించడంలో దేశంలోనే తెలంగాణ ముందు వరుసలో ఉందని స్పష్టం చేశా రు. మంగళవారం హెచ్ఐసీసీ నోవాటెల్ లో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టీజీసీఎస్‌బీ), సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్(ఎస్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో నిర్వహించిన సైబర్ సెక్యూరిటీ కాన్‌క్లేవ్-2025(షీల్డ్)ను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో, సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్‌ను సీఎం అభినందించారు. సైబర్ నేరాల నియంత్రణకు రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరమని, అందుకు - మిగతా 2వ పేజీలో




## కృష్ణాజలాల తరలింపును అడ్డుకోండి

- కేంద్రం తక్షణం జోక్యం చేసుకోవాలి
- టెలిమెట్రీ ఏర్పాటు చేయాలి
- మూసీనది పునరుద్ధరణకు ఆర్థిక సాయం అందించాలి
- గోదావరి నదిని జంట జలాశయాలతో లింక్ చేయడానికి రూ.6వేల కోట్లు ఇవ్వాలి
- ఉదయపూర్‌లో జరిగిన అఖిల భారత జలమంత్రుల సమావేశంలో ఉత్తమ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** కృష్ణా జలాల వివాదంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. తెలం గాణకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి కేంద్రం రంగంలోకి దిగి సర్దుబాటు చర్యలకు పూనుకోవాలన్నారు. మంగళవారం కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్‌లోని ఉదయపూర్‌లో 2వ అఖిల భారత రాష్ట్ర జల మంత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హాజరై మాట్లాడారు.. శ్రీశైలం ఆనకట్ట, నాగార్జునసాగర్ కుడి కాల్వ నుంచి కృష్ణా నీటిని ఏపీ అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కృష్ణానది నీటి వినియో గాన్ని పర్యవేక్షించడానికి టెలిమెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణకు హక్కుగా ఉన్న - మిగతా 2వ పేజీలో

## అయ్యప్ప భక్తులు చేసిన పాపమేంది?

రంజాన్ భక్తులకే మినహాయింపా?
మీలో హిందువుల రక్తం ఉందా?
ఈ ప్రభుత్వం ఉండేది ఐదారు మాసాలే.. వచ్చేది బీజేపీ సర్కారే
కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫైర్



**హైదరాబాద్, మంచిర్యాల, ఫిబ్రవరి 18:** రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులందరికీ సాయంత్రం 4 గంటల్లోపే విధులను ముగించుకుని వెళ్లిపోవచ్చని మినహాయింపు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం.. మా అయ్యప్ప, హనుమాన్, భవానీ భక్తులకు ఎందుకు ఆ వెసులుబాటు ఇవ్వడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ నిలదీశారు. వారు చేసిన పాపమేంది? అని మండిపడ్డారు. మంగళవారం మంచిర్యాలలో నిర్వహించిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ.. 'అయ్యప్ప మాల వేసుకునే భక్తులు భిక్ష చేయడానికి ఎన్ని ఇబ్బందులుంటాయో అందరికీ తెలుసు. మధ్యాహ్నం భిక్ష చేయకుండా పస్తులుండి విధులకు వెళ్లాల్సిన పరిస్థితి. ఒకవేళ సమయానికి వెళ్లకపోతే సస్పెండ్ చేస్తారనే భయంతో డ్యూటీలకు పోతరు. భవానీ, - 2వ పేజీలో






## హామీలపై నిలదీయండి

**కాంగ్రెస్ ప్రజాపాలనలో అరిగోస ఆమనగల్లు రైతుదీక్షలో బీఆర్ఎస్ నేత కేటీఆర్**

**రంగారెడ్డి/ఆమనగల్లు, ఫిబ్రవరి 18:** గద్దెనెక్కేందుకు కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చిందని, ఇప్పుడు వాటిని అమలు చేసే ధ్యాసే మరిచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి ధ్యాసంతా ఫోర్త్ సిటీ మీదే ఉందని అన్నారు. మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల వస్తున్నాయని కాంగ్రెస్ నాయకులు మన ఇంటి దగ్గరికి వస్తే నిలదీయాలని కేటీఆర్ చెప్పారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన రైతుదీక్షకు కేటీఆర్ ముఖ్యఅథిగా హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో అన్ని వర్గాలు మోసపోయాయని ఆయన అన్నారు. రాష్ట్రం లో ఆరు నెలలుగా ఆదిలాబాద్ నుంచి మొదలుకొని మహేశ్వరం, పరిగి,చేవెళ్ల, కొడంగల్, కల్వకుర్తి ఆమనగల్లు రైతు దీక్షలకు వెళ్లానని, ఎక్కడ చూసిన ప్రజలు సంక్షేమ పథకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటిదాకా ఆ 2 లక్షలు రుణమాఫీ కాలేదని ఆయన అన్నారు. సీఎం సొంత నియోజకవర్గం కల్వకుర్తి, ఆయన అత్తగారి ఊరు ఆమనగల్లులో కూడా హామీలు నెరవేరలేదని చెప్పారు. రాష్ట్రంలో సర్పంచుల పెండింగ్ బిల్లులు రూ.600 కోట్లు ఉన్నాయని, పాలరైతులు బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కులగణన పేరు చెప్పి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంటూ కాంగ్రెస్ మళ్లీ మోసానికి తెరలేపుతున్నదని.. ఇప్పటికే రూ.2లక్షల రుణమాఫీ, రైతుకూలీలకు రూ.12,500, మహిళలకు రూ. 2,500, ఆడపిల్లలకు స్కూటీలు, తులం బంగారం, రైతుబంధు, రైతుభీమా పథకాలకు సీఎం - మిగతా 2వ పేజీలో

## రైతన్న ఆత్మగౌరవమే భూభారతి!

ప్రజల ఆకాంక్ష మేరకే కొత్త చట్టం విధివిధానాలు
భూవివాదాలకు శాశ్వత పరిష్కారం
ధరణిలో లోపాలతో లక్షలాది రైతులు రోడ్డునపడ్డారు
రెవెన్యూ మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షల కు అనుగుణంగా సమగ్రమైన రెవెన్యూ సేవలను అందించాలన్న ఆశయంతో భూభా రతి చట్టాన్ని తీసుకొచ్చామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. భూ భారతి చట్టం రైతులకు భూయాజమాన్య హక్కులనే గాకుండా వారి జీవితాలకు ఆత్మగౌరవాన్ని, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని తీసుకొస్తుందని ఆకాంక్షించారు. ప్రజాస్వామ్యయుతంగా అసెంబ్లీ లో డ్రాఫ్ట్ బిల్లు పెట్టి ఆ తర్వాత మేధావులు, రాజకీయ పార్టీల ప్రతినిధుల సలహాలు, సూచనలు తీసుకొని దేశానికి ఆదర్శంగా ఉండేలా ఈ చట్టానికి విధివిధానాలు రూ పొందిస్తున్నామని తెలిపారు. భూభారతి చట్టానికి సంబంధించిన విధివిధానాలను రూపొందించ డంపై హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డీలో కలెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులతో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌లో భాగంగా మొదటి రోజు మం త్రి పొంగులేటి పాల్గొని మాట్లాడారు.. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని భూవివాదాలకు శాశ్వత పరిష్కారం చూపే లా భూభారతిని రూపొందించాలని సూచించారు. బీఆర్ఎస్ తీసుకొచ్చిన ధరణిలో లోపాలు, లొసుగులతో లక్షలాది మంది రైతులు రోడ్డున పడ్డారని - మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 19 ఫిబ్రవరి, 2025

# కృష్ణాజలాల తరలింపును అడ్డుకోండి

(మొదటి పేజీ తరువాయి)

వాటాను కాపాడటానికి కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ (కేడబ్ల్యూడీటీ?) కేసును పరిష్కరించాలని కోరారు.

**మూసీనది పునరుద్ధరణకు సాయం..**

గంగా, యమునా పునరుజ్జీవన ప్రాజెక్టులకు కేంద్రం ఎలా సాయం అందించిందో తమ సర్కారు ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌కు ఆర్థిక సాయం అందించాలని మంత్రి ఉత్తమ్ కోరారు. హైదరాబాద్‌కు నీటి కొరతను తీర్చడంతోపాటు నదీ పర్యావరణాన్ని పునరుద్ధరించడం, మురుగునీటి నిర్వహణను మెరుగుపరచడం కోసం మూసీ ప్రాజెక్టు దోహదపడుతుందన్నారు. మూసీనది వెంబడి ట్రంక్, ఇంటర్‌సెప్టర్ మురు గునీటి నెట్‌వర్క్‌ల ఏర్పాటుకు రూ.4,000 కోట్లు, గోదావరి నదిని ఉస్మాన్ సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయా లతో లింక్ చేయడానికి రూ. 6,000కోట్లను మంజూరు చేయాలని కోరారు. పాలమూరు లిఫ్ట్ పథకం, సమ్మక్క–సారక్క ప్రాజెక్ట్, సీతారామసాగర్ ప్రాజెక్ట్‌లకు నీటి కేటాయిం పులను వేగవంతం చేయాలన్నారు.

**ఎన్‌ఎస్‌డీఏ విచారణ పూర్తి చేయండి:** మేడిగడ్డ ప్రాజెక్టుపై ఎన్‌ఎస్‌డీఏ విచారణ చాలా నెలలుగా పెండింగ్‌లో ఉందని, త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. ఈ మేరకు జల్ శక్తి మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవాలన్నారు. కేంద్ర సూచన మేరకు ప్రాజెక్టుల్లో పూడికతీత ప్రయత్నాలను చేపట్టినట్లు, కేంద్రం ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# కేసు వాదిస్తూ.. గుండెపోటుతో లాయర్ మృతి

**హైకోర్టులో విషాదఛాయలు**



**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** హైకోర్టులో వాదనలు వినిపిస్తున్న అడ్వొకేట్ గుండెపోటుతో కుప్పకూలారు. సిబ్బంది ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తెలిసిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం హిల్‌కాలనీకి చెందిన అడ్వొకేట్ వేణుగోపాలరావు దశాబ్దాలుగా హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్నారు. రోజులాగానే మంగళవారం న్యాయస్థానానికి వచ్చిన వేణుగోపాలరావు భోజన విరమ సమయానికి ముందు 21వ కోర్టు హాలులో ఓ కేసులో తన వాదనలు వినిపిస్తున్నా రు. ఈ క్రమంలో ఆయనకు గుండెపోటు వచ్చి కుప్పకూలారు. దీంతో న్యాయమూర్తి విచారణను నిలిపివేశారు. సిబ్బంది, తోటి న్యాయవాదులు ఆయన్ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా, అప్పటికే వేణుగోపాలరావు మృతిచెందారని వైద్యులు నిర్ధారించారు. న్యాయవాది మృతితో అత్య వసర, పాస్ ఓవర్ పిటిషన్లు మినహా హైకోర్టు పరిధిలోని ఇతర పిటిషన్లను న్యాయవాదులు నిలిపివేశారు. న్యా యవాది మృతితో హైకోర్టులో విషాద ఛాయలు అలముకున్నాయి. ఆయన మృతిపై న్యాయమూర్తులు, న్యాయమూర్తులు, సిబ్బంది దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# హామీలపై నిలదీయండి

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి మంగళం పాడుతున్నారని కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక 14 నెలల పాలనలో ఢిల్లీకి 35 సార్లు వెళ్లి 35 పైసలు కూడా తేలేదని చెప్పారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో పాలమూరులో రివర్స్ మైగ్రేషన్ జరిగిందని.. రైతులు రాజులాగా బతికారని.. 73వేల కోట్లు రైతుల ఖాతాలో వేశాడన్నారు. కాంగ్రెస్ పాలనలో ఇప్పటివరకు 430 రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారని, నాగర్‌కర్నూల్ జిల్లాలో రుణమాఫీ కాక ఒక యువ రైతు చందు తన బైక్‌కు నిప్పుపెట్టారని... ఆదిలాబాద్ జిల్లాలో జాదవరావు, మేడ్చల్ జిల్లాలో సురేందర్‌రెడ్డి ఇలా రుణమాఫీ కాలేదని తీవ్ర ఆవేదనకు గురై బ్యాంకులోనే సుసైడ్ చేసుకొన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సభలో కేటీఆర్ మాట్లాడుతుండగా, పలువురు పార్టీ కార్యకర్తలు ఆయన ప్రసంగానికి అడ్డుపడుతూ సీఎం ... సీఎం అంటూ నినాదాలు చేయగా ఆయన కొంత అసహనం వ్యక్తం చేశారు. అంతకు ముందు ఆమనగల్లు పట్టణంలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. రైతు దీక్ష కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, నిరంజన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీలు సురభీవాణీదేవి, నవీన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు విజయుడు, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, అంజయ్య యాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, బాల్కసుమన్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు.

# రైతన్న ఆత్మగౌరవమే భూభారతి!

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. వీలైనంత త్వరగా భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకువస్తామని, కొత్త సమస్యలు రాకుండా ఉన్న సమస్యలు పరిష్కారం అయ్యేలా రైతులకు ప్రయోజనం కలిగేలా, అధికారులు తప్పుచేయడానికి ఆస్కారం లేకుండా రూపొందిస్తున్నామని తెలిపారు.

**భూ పరిపాలనలో పెనుమార్పులు..:** నూతన భూభారతి చట్టం తెలంగాణలో భూపరిపాలనలో పెను మార్పులను తీసుకురాబోతుందని మంత్రి పొంగులేటి చెప్పారు. భవిష్యత్తులో మెరుగైన విధానాలు, సాంకేతికతను ఉపయోగించుకొని భూ పరిపాలనను సమర్థవంతంగా కొనసాగిస్తామన్నారు. సమావేశంలో రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిత్తల్, సీసీఎల్ఏ పీడీ సీఎంఆర్‌వో మకరంద్, భూచట్ట నిపుణులు భూమి సునిల్, కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులు చేసిన పాపమేంది ?

(మొదటి పేజీ తరువాయి)

హనుమాన్ భక్తులదీ అదే పరిస్థితి. కానీ రంజాన్ భక్తులకు మాత్రమే మినహాయింపు ఎట్లా ఇస్తారు?' అని ప్రశ్నించారు. 'కాంగ్రెసలో హిందువులారా.... మీలో నిజంగా హిందూ రక్తమే ప్రవహిస్తే నా ప్రశ్నకు సమాధానం చెప్పాలి' అని డిమాండ్ చేశారు. 'తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిధులివ్వడంలేదని ఆరోపణలు చేస్తున్న కాంగ్రెసకు నేను సవాల్ చేస్తున్నా... కేంద్ర నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా? ఇదే అంశాన్ని రెఫరెండంగా తీసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లోకి రావాలని సవాల్ చేస్తున్నా. కాంగ్రెస్ ప్రభుత్వంలోని టాప్ 5లో ఉన్న వాళ్ల దోపిడీ, అవినీతికి అడ్డూ అదుపూ లేకుండా పోతోంది. కమీషన్లకు కక్కుర్తి పడుతున్నరు. ఉద్యోగుల పీఆర్సీని అమలు చేయరు. డీఏలు ఇవ్వాలని అడిగితే పైసల్లేవంటున్నరు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్, గ్రాట్యుటీ పైసలు కూడా ఇయ్యకుండా సతాయిస్తున్నరు. కానీ 15 శాతం కమీషన్లు ఇస్తే మాత్రం కాంట్రాక్టర్లకు అప్పటికప్పుడు బిల్లులు క్లియర్ చేస్తున్నారు' అని సంజయ్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ దాదాగిరి మహా అంటే 5, 6 నెలలే. ఆ తరువాత అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే. మేం అధికారంలోకి రాగానే అడ్డగోలుగా వ్యవహరించే వాళ్ల సంగతి చూస్తాం' అని అన్నారు. హామీలు, గ్యారంటీలపై నిలదీస్తుంటే, కాళేశ్వరం, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్ స్కాం కేసుల్లో ఇదిగో అరెస్ట్... అదిగో అరెస్ట్ అంటూ మీడియాలో వార్తలు రాయించుకుంటూ కాలయాపన చేయడం తప్ప కాంగ్రెస్ సాధించిందేమిటని నిలదీశారు. కేవలం కాంగ్రెసను గెలిపించేందుకే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ బరిలో దిగలేదని, మోసాల కాంగ్రెసకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.

# సైబర్ సేఫ్టీలో రాష్ట్రం నంబర్ 1

(మొదటి పేజీ తరువాయి)

అవసరమైన వారధిని నిర్మించేందుకు చొరవ తీసుకున్న తెలంగాణ సైబర్ క్రైమ్ టీమ్‌ను ఆయన అభినందించారు. సైబర్ క్రైమ్ విషయంలో సమాజంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కోవడానికి అన్ని రకాల ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సైబర్ భద్రత కోసం రాష్ట్రాలు.. దేశాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సైబర్ క్రైమ్ విభాగాన్ని మ రింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని సీఎం నొక్కి చెప్పారు. నేరం జరిగిన తరువాత పట్టుకోవడం కాదు.. నేరం జరగకుండా నిరోధించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కొందరు సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్‌ను ప్రచారం చేస్తున్నారన్నారు. ఫేక్ వార్తలతో పాటు ఆర్థిక నేరాలను కూడా నిరోధించాల్సిన అవసరం ఉందని చెప్పారు. తద్వారా సైబర్ క్రైమ్ నియంత్రణలో తెలంగాణను దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చా రు. తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్‌గా మార్చాలని అధికారులకు సూచించారు.

**ఆర్థిక వ్యవస్థకు సైబర్ ముప్పు..**

దేశ ఆర్థిక వ్యవస్థతో పాటు పౌరులకు సైబర్ ముప్పు పొంచిఉందని సీఎం చెప్పా రు. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ. 22,812 కోట్లు దోచుకున్నారని గణాంకాలు చెబుతున్నాయన్నారు. సోష ల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజం లో గందరగోళం పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. సైబర్ సెక్యూరిటీ సొల్యూష న్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు తమ నిపుణులు ఐటీ సంస్థలతో కలిసి పనిచేయడానికి అన్ని విధాలా సహకరిస్తామని చెప్పారు. సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 అందరికీ షేర్ చేయాలని పిలుపునిచ్చారు. గత ఏడాది 7 కొత్త ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లను ప్రారంభించామని, పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో, పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటన్నారు. ఈ సౌకర్యాలను ఏర్పాటు చేసిన డీజీపీ, సైబర్ బ్యూరో డైరెక్టర్‌ని ఈ సందర్భంగా సీఎం అభినందిం చారు. గతేడాది 18వేల మంది సైబర్ బాధితులకు రూ.183 కోట్లు తిరిగి చెల్లించడంపై హర్షవ్యక్తం చేశారు.

**త్వరలో కొత్త సెక్యూరిటీ పాలసీ డేటా భద్రత కీలకం..**

ప్రజల డేటాను కాపాడేందుకు త్వరలో కొత్త సైబర్ సెక్యూరిటీ పాలసీని తీసుకరాబోతున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. సైబర్ నేరాలను తగ్గించేందుకు కాకుండా ఆదిలోనే అడ్డుకట్ట వేసే వ్యవస్థపై తమ సర్కారు దృష్టి సారించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సైబర్ సెక్యూరిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఏఐ లాంటి అత్యాధునిక టెక్నాలజీ సాయంతో గిగా వాట్ డేటా సెంటర్‌ను నెలకోల్పనున్నట్లు వెల్లడించారు. సైబర్ స్పేస్‌లో ఆధిపత్యం కోసం అన్ని దేశాలు ప్రయత్నిస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో డేటా భద్రత అత్యంత కీలకమైన అంశంగా మారిందని గుర్తు చేశారు. సైబర్ నేరగాళ్లు డబ్బుల కోసం కాకుండా డేటా కోసం నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఆ సమాచారం తో ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి చొరబడటమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇటీవల కాలం లో సైబర్ నేరస్థులు సుమారు రూ.350 కోట్లు లూటీ చేస్తే.. రాష్ట్ర పోలీసులు రూ. 183 కోట్లు రికవరీ చేయడంపై మంత్రి హర్షం వ్యక్తంచేశారు. ఏటా 7 బిలియన్ డాలర్ల విలువైన ఫైర్ వాల్ మొదలు యాంటీ వైరస్ తదితర సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను విదేశాల నుంచి ఎగుమతి చేసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రపంచం లోనే అత్యధికంగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లను తయారుస్తున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో ఉందన్నారు. కానీ, ఇతర దేశాల నుంచి సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను దిగుమతి చేసుకొని రావాల్సి రావడం పై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మన గురించి ఎక్కువ గూగుల్‌కే తెలుసంటూ మంత్రి చలోక్తి విసిరారు. టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కే కొద్ది సైబర్ నేరగాళ్లు మోసాలు చేసేందుకు కొత్తదారులు వెతుక్కుంటూ నిపుణులకే సవాల్ విసురుతున్నారన్నారు. ఏఐ వచ్చిన తర్వాత వారి పని మరింత సులువయ్యిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏటా ప్రపంచవ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు 10 ట్రిలియన్ డాలర్ల సొమ్ము కొల్ల గొడుతున్నారన్నారు. భారత్‌లో ఈ సొమ్ము రూ.15వేల కోట్ల వరకు ఉంటుందని చెప్పా రు. చాలామంది మోసపోయినా పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదన్నారు. ప్రజలు సైబర్ మోసాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా తెలంగాణ యువతను సైబర్ నిపుణులను తయారు చేస్తున్నామన్నా మని వివరించారు. కార్యక్రమంలో హోంశాఖ కార్యదర్శి రవిగుప్తా, డీజీపీ డా. జితేందర్, టీజీసీఎస్ బీ డైరెక్టర్ శిఖా గోయల్, సైబరాబాద్ సీపీ అవినాష్ మోహంతి, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ జనరల్ రమేష్ కాజా, వివిధ రాష్ట్రాలకు చెందిన సైబర్ నిపుణులు, విద్యార్థులు, ప్రతినిధులు మొత్తం 900 మంది పాల్గొన్నారు.



# ఆరోగ్యశ్రీకి సమృద్ధిగా నిధులు

**వైద్య,ఆరోగ్యశాఖ ముందస్తు బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి**

**హాజరైన మంత్రి దామోదర రాజనర్సింహ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** పేద,మధ్యతరగతి వర్గాలు అత్యధి కంగా ఆధారపడే వైద్య,ఆరోగ్య శాఖకు 2025 అత్యంత ప్రాధాన్యమిస్తామని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీకి సమృద్ధిగా కేటాయింపులు ఉంటాయన్నారు. మంగళవారం సచివాలయంలో జరిగిన వైద్య, ఆరోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ముందస్తు బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా భట్టి మాట్లాడుతూ.. గత దశాబ్ద కాలంగా డ్రగ్స్, ఫుడ్‌సేఫ్టీ, మెడికల్ ఎడ్యుకేషన్ విభాగాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, తమ ప్రభుత్వం ఈ మూడు విభాగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. జిల్లా కేంద్రాల్లో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్లానిటోరియంలు నిర్మించే ఆలోచనలో ఉన్నామన్నా రు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో వైద్య కళాశాల భవనాలు, ఆస్పత్రుల నిర్మా ణం పనులు పూర్తవుతాయన్నారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టియాన చొంగతా, సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, జాయింట్ సెక్రెటరీ హరిత పాల్గొన్నారు.

# అందరూ నీలెక్క దందాలు చేయరు

**బ్లాక్‌మెయిల్, సెటిల్మెంట్లు చేసి బతుకుతరనుకోవడం పొరపాటు**

**సీఎం రేవంత్ వ్యాఖ్యలు బ్యూరోక్రాట్ వ్యవస్థను కించపరిచేలా ఉన్నయ్ :హరీశ్‌రావు ఫైర్**



**హైదరాబాద్, ఫిబ్రవరి 18:** 'పచ్చకామెర్లోనికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుందన్నట్టు.. ప్రజాస్వామ్యానికి వెన్నెముక అయిన బ్యూరోక్రాట్ వ్యవస్థను కించపరిచేలా సీఎం రేవం త్‌రెడ్డి వ్యాఖ్యానించడం తగదని మాజీ మంత్రి హరీశ్‌రావు హితవుపలికారు. 'మీరు నగదు బ్యాగులతో దొరికారని, అందరూ మీ లానే బ్లాక్‌మెయిల్ దందాలు చేస్తారని, సెటిల్ మెంట్లు, దందాలు చేస్తూ బతుకుతున్నారని అనుకోవడం తప్పు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు మన దేశ ప్రజాస్వా మ్యానికి వెన్నెముకలు. సివిల్ సర్వెంట్స్ మోటో 'ఎక్సలెన్స్ ఇన్ యాక్షన్'. 'ఏసీ ఇన్ యాక్షన్' కాదు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల గురించి తెలంగాణ సీఎం చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అవమానించేవిగా, అగౌరవపరిచేవిగా ఉన్నాయి. బ్యూరోక్రాట్ వ్యవస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్న' అని మంగళవారం ఎక్స్‌వేదికగా పేర్కొన్నారు.

**కేసీఆర్ చరిత్ర సృష్టించి సరిగ్గా 11 ఏండ్లు**

తెలంగాణ రాష్ట్ర సాధన మహోద్యమంలో బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చరిత్ర సృష్టించి సరిగ్గా 11 సంవత్సరాలు పూర్తయ్యాయని హరీశ్ గుర్తుచేశారు. 'విజనరీ లీడర్ కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ సాధన ఉద్యమంలో కీలక ఘట్టం 2014 ఫిబ్రవరి 18న సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది. నాటి ప్రజా ఉద్యమం విజయవం తమైంది' అని పేర్కొన్నారు. కేసీఆర్‌తోపాటు తాను రెండు చేతులతో విజయసంకేతం చూపుతున్న చిత్రాన్ని లఎక్స్‌లో పోస్టు చేశారు.

# 'బూతు ట్యూబ్'పై చర్యలేవి?

**అశ్లీల కంటెంట్‌కు అడ్డుకట్ట పడేదెలా?**

**మీరేం చర్యలు తీసుకుంటున్నారని కేంద్రాన్ని ప్రశ్నించిన సుప్రీం**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** ఇప్పుడంతా సోషల్ మీడియా జమానా.. ఎక్కడ చూసినా యూట్యూ బ్.. వాట్సాప్, మోజ్, షేర్ చాట్ ఇలా ఎన్నో ప్లాట్‌ఫాంలు. కంటెంట్ క్రియేటర్లకు కావాల్సినంత స్పేస్.. అవసరం అయినదాని కంటే ఎక్కువగా ఫ్రీడమ్. కానీ ఆ ఫ్రీడమ్‌ను కొంత మంది కంటెంట్ క్రియేటర్లు మిస్ యూజ్ చేస్తున్నారు. సభ్యసమాజం తలదించుకునే వ్యాఖ్యలు చేస్తున్నారు. నిత్యం ఎక్కడో చోట అశ్లీల కంటెంట్ అప్‌లోడ్ అవుతూనే ఉంది. అసలు కంటెంట క్రియేటర్లము అని చెప్పుకునేటోళ్లకు చట్టాల గురించి ఇసుమంతైనా భయం లేకపోవడం విచారకరం. అంతే కాకుండా ఈ సోషల్ మీడియా ప్లా ట్ ఫాంలల్లో అప్‌లోడ్ అయ్యే కంటెంట్‌కు ఎటువంటి సెన్సార్ లేకపోవడంతో ఇటువంటి ఆకతా యిలు రెచ్చిపోతున్నారు. నోటికి ఏదొస్తే అది మాట్లాడుకుంటూ.. మనసుకి నచ్చింది చేస్తూ సమాజానికి చీడపురుగుల్లా మారుతున్నారు. ఏదో ఒకటి కావాలి.. రణ్‌వీర్ అనే ఓ కంటెంట్ క్రియేటర్ తల్లిదండ్రుల శృంగారం గురించి జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేశాడు. దీంతో ఈ వ్యాఖ్యలపై భగ్గుమన్న అనేక మంది దేశవ్యాప్తంగా కేసులు పెట్టారు. ఆ యూట్యూబర్ తన మీద నమోదైన కేసులపై సుప్రీంను ఆశ్రయించాడు. ఈ సందర్భంగా సదరు వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీం కేంద్రానికి కూడా నోటీసులు జారీ చేసిం ది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించి కేంద్రానికి నోటీసులిచ్చింది. 'ఈ కేసు యూట్యూబర్లు వారి అరాచకాలకు సంబంధించింది. ప్రభుత్వం సోషల్ మీడియా కంటెంట్‌పై చర్య తీసుకోవాలని మేము కోరుకుంటున్నాం. ఆన్లైన్ కంటెంట్‌ను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని యోచిస్తే చాలా సంతోషం. లేకపోతే మేము ఇలాగే చూస్తూ ఊరుకోం.

# కాంగ్రెస్‌కు రైతుల ఉసురు తప్పదు

**సీఎం రేవంత్‌కు రైతు గోడు పట్టదు**

**సర్కార్‌కు జల విధానం అసలే లేదు**

**ఢిల్లీ టూర్లతో కాలం వెళ్లదీస్తున్న సీఎం**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**పెద్దగట్టు లింగమంతులస్వామికి బోనం**



**సూర్యాపేట, ఫిబ్రవరి 18:** 'సమాజానికి అన్నం పెట్టే రైతుల గోడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అస్సలే పట్టదు. ప్రభుత్వానికి దేనిపైనా ఆలోచన లేదు. ప్రధానంగా జల విధానంపై స్పష్టత లేదు. ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగలడం ఖాయం' అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. ఢిల్లీ పర్యటనలు చేయడంతోనే సీఎం రేవంత్‌రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారని ఎద్దేవా చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా పెద్దగట్టు లింగమంతులస్వామి జాతరకు ఎమ్మెల్సీ కవిత హాజరయ్యారు. బోనం ఎత్తుకొని గుట్టపైకి ఎక్కి స్వామివారికి పూజలు చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. 14 నెలల పాలనలో 30సార్లు ఢిల్లీకి పోవడం, కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకోవడం, మళ్లీ గల్లీ కొచ్చి కేసీఆర్‌ను తిట్టడం ఇలాగే నడుస్తున్నది గానీ ముఖ్యమంత్రికి ఒక స్పష్టమైన ఆలోచన లేదని దుయ్యబట్టారు. గురుకులాల్లో చనిపోతున్న పిల్లల పట్ల, ఉద్యోగాల నోటిఫికేషన్లపై రేవంత్‌రెడ్డి రివ్యూ చేయకపోవడం దౌర్భగ్యమని మండిపడ్డారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఒక్క కార్యక్రమం కూడా ఈ 14 నెలల్లో చేయలేదని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500, విద్యార్థినులు, యువతులకు స్కూటీలు ఇచ్చారా? అని నిలదీశారు. మహిళలకు ఏం చేశారో ప్రభుత్వ పెద్దలు చర్చకు రావాలని సవాల్ విసిరారు. కేసీఆర్ పాలనలో ఏది చేసినా మహిళల పేర చేశామని, డబుల్ బెడ్రూం ఇండ్లు, పింఛన్లు, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి ఏదైనా సరే ముందు ఆడబిడ్డలను పెట్టుకుని ఎంతో బాగా చూసుకున్నామని గుర్తుచేశారు. నాడు ఎవరైనా నేరాలు చేయాలంటే వెన్నులో వణుకు పుట్టేలా కేసీఆర్ పరిపాలన అందించారని తెలిపారు. ఈ 14 నెలల్లో 20% క్రైంరేట్ పెరిగిందని దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం ఉట్టిగా రాలేదని, పేగులు తెగేదాకా కొట్లాడితే వచ్చిందని గుర్తుచేశారు. తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోలేకపోతే ఎందుకు అధికారంలో ఉన్నట్టు? ఎవరి కోసం ఉన్నట్టు? మీ ప్రాధాన్యం ఏమిటో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 'ఎస్టీల కోసం ఏమైనా చేశారా? ఎస్సీ, బీసీ జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నారు. ఎవరి కోసం పని చేస్తున్నారు? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి గోదావరి జలాలను ప్రతి గ్రామంలో పారించిన ఘనత కేసీఆర్‌ది అని తెలిపారు.




# ఎక్స్-రే డిఫ్రాక్షన్‌పై గీతంలో కార్యశాల

**మార్చి 26-28 తేదీలలో నిర్వహణ**

**పేర్ల నమోదుకు తుది గడువు మార్చి 24**

పటాన్ చెరు(వాయిస్ టుడే న్యూస్): గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని భౌతిక, రసాయన శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో 'పదార్థాల నిర్మాణ విశ్లేషణ కోసం ఎక్స్-రే డిఫ్రాక్షన్'పై మూడు రోజుల జాతీయ కార్యశాలను మార్చి 26 నుంచి 28వ తేదీ వరకు నిర్వహించనున్నారు. పదార్థాల నిర్మాణ విశ్లేషణలో ఒక మూలస్తంభమైన ఎక్స్-రే డిఫ్రాక్షన్ పద్ధతులలో లోతైన జ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలను ఇందులో పాల్గొనేవారికి అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ వర్క్ షాపులో నిపుణుల నేతృత్వంలో ఉపన్యాస కార్యక్రమాలు ఉంటాయి. ఇవి ఎక్స్-రే డిఫ్రాక్షన్ యొక్క ప్రాథమిక భౌతిక శాస్త్రం, నిర్మాణ విశ్లేషణలో ఉపయోగించే వివిధ డిఫ్రాక్టోమీటర్ జ్యామితిని పరిశీలిస్తాయి. ఈ అంతర్దృష్టి చర్చలు ఆచరణాత్మక శిక్షణా సెషన్ లతో కూడి ఉంటాయి. ఇందులో పాల్గొనేవారు ఆరిజిన్, ఎక్స్ఆర్డీ విశ్లేషణ ప్యాకేజీలతో సహా పరిశ్రమ-ప్రామాణిక సాఫ్ట్ వేర్ ను ఉపయోగించి అధునాతన విశ్లేషణ పద్ధతులు, స్ట్రక్చరల్ రిఫైన్ మెంట్ సాధనాలు, డేటా ఇంటర్ ప్రెటేషన్ పద్ధతులను అన్వేషిస్తారు.

ఈ కార్యశాలలో పాల్గొనేవారు ముఖాముఖి చర్చల ద్వారా ప్రయోజనం పొందడమే గాక, భావనలను స్పష్టం చేయడానికి, సవాళ్లను పరిష్కరించడానికి, వారి విశ్లేషణాత్మక నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి ఉపకరిస్తుంది. ఐఐటీ హైదరాబాద్ లోని మెటీరియల్స్ సైన్స్ అండ్ మెటలర్జికల్ ఇంజనీరింగ్ (ఎంఎస్ఎంఈ) విభాగానికి చెందిన నిపుణుడు ప్రొఫెసర్ రంజిత్ రామదురల్ ఈ కార్యశాలలో ప్రధాన వక్తగా, శిక్షకుడిగా వ్యవహరిస్తారు.

మెటీరియల్స్ సైన్స్, భౌతిక, రసాయన శాస్త్రాలు, సంబంధిత విభాగాలలోని అధ్యాపకులు, పీహెచ్ డీ పరిశోధనా స్కాలర్లకు ఈ కార్యశాల సమగ్ర అభ్యాస అనుభవాన్ని అందిస్తుంది. ఇందులో పాల్గొన్న వారు ఎక్స్ఆర్డీ డేటా సముపార్జన, వివరణలో ప్రాథమిక జ్ఞానం, ఆచరణాత్మక నైపుణ్యాలను పొందవచ్చు. ఆసక్తి ఉన్నవారు మార్చి 24వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ ఫీజు, ఇతర వివరాల కోసం 986 078 2128ను సంప్రదించగలరు.



# సిపిఐ వేసిన బస్తీలో ఉన్నంతకాలం సత్తయ్య గుర్తుండిపోతారు

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18(వాయిస్ టుడే): సిపిఐ కుత్బుల్లాపూర్ మాజీ మండల కార్యదర్శి గిరి నగర్, జగద్గిరిగుట్ట, గూడెంమెట్,మక్దుం నగర్,లెనిన్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్ లాంటి అనేక బస్తీలను నిర్మించినటువంటి కామ్రేడ్ సత్తయ్య ఏడవ వర్ధంతిని నేడు గుబురు గుట్టలో ఉన్న వారి స్మారక స్థూపం వద్ద నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ నరసయ్య అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ యేసు రత్నం , నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్ పాల్గొని సత్తయ్య ఆటో యూనియన్ నుంచి మొదలుకొని పొట్లూరు నాగేశ్వరరావు చేత సిపిఐ పార్టీ నాయకత్వం 1970 లో ఆ కామ్రేడ్ సత్తయ్య సిపిఐ పిలుపునిచ్చినటువంటి భూ పోరాటం కార్యక్రమానికి నాయకత్వం వహించి వేలాది ఎకరాలను పేద ప్రజలకు పంచిన చరిత్ర కామ్రేడ్ సత్తయ్య దక్కుతుందని, కామ్రేడ్ సత్తయ్య కామ్రేడ్ నాగయ్యలు కలిసి ఎన్నో బస్తీలు నిర్మించారని వారి నిస్వార్థ పోరాట ఫలితమే నేడు వేలాదిమంది ఇక్కడ నివసించడానికి కారణమైందని కావున ప్రతి ఒక్కరూ వారు చేసిన సేవలను ప్రజలకు తెలియజేసి వారిని ప్రజల్లో చిరస్థాయిగా నిలబెట్టడానికి ప్రయత్నం చేయాలని కార్యకర్తలను కోరారు. కామ్రేడ్ నాగయ్య కామ్రేడ్ సత్తయ్యలు అనేక పోరాటాలు చేసి ఎన్నో ఎకరాలు పంచినప్పటికీ వారి సొంతానికి ఎదగలేదని అది సిపిఐ పార్టీ ఇచ్చినటువంటి స్ఫూర్తి అని, ఆస్ఫూర్తితోనే నేటి కార్యకర్తలు పనిచేయాలని డబ్బు, పదవి ఇవేవీ శాశ్వతం కాదని ప్రజలకు చేసే సేవనే శాశ్వతం అని గుర్తుపెట్టుకుని రాజకీయాలు చేయాలని సూచించారు. వారి సహచరులు బాల్నర్సయ్య, నరసయ్య వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు హరినాథ్ , మండల సహాయ కార్యదర్శి దుర్గయ్య, డి హెచ్ పి ఎస్ నాయకులు రాములు కూడా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి యాకూబ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, మల్లేష్, శ్రీ మల్లయ్య, ఖాదర్, గణేష్ పాల్గొన్నారు.

# ముగిసిన జర్నలిస్టు సత్యం అంత్యక్రియలు

**అంతిమ యాత్రలో పాల్గొన్న జర్నలిస్టులు**

**నివాళులర్పించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నేతలు**

**మామిడి సోమయ్య,బండి విజయ్ కుమార్**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- గుండె పోటుతో మృతి చెందిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వేములవాడ కమిటీ ఉపాధ్యక్షుడు గోగికార్ సత్యం అంత్యక్రియలు మంగళవారం సాయంత్రం వేములవాడలో ముగిశాయి. హైదరాబాద్ లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందిన సత్యం భౌతిక కాయాన్ని ఆయన స్వగ్రామం వేములవాడకు తరలించారు. సత్యం అంతిమ యాత్ర మధ్యాహ్నం వేములవాడలోని ఆయన నివాసం నుంచి స్మశాన వాటిక వరకు జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ సత్యం భౌతిక కాయానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సత్యం అంతిమ యాత్రలో వేములవాడ కు చెందిన పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య,ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు ఎండీ యూసుఫ్, రాజన్న-సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి,నాయకులు ఎండీ షరీఫ్, తొగరి కరుణాకర్, నడిగట్ల బిక్షపతి తదితరులు అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

# కుల గణన సర్వే విజయవంతం చేసి దేశంలోనే తొలిసారిగా రికార్డు సృష్టించింది

**కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కూన సత్యం గౌడ్**



కూకట్‌పల్లి, ఫిబ్రవరి 18(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల సర్వే నిర్వహించి, ఓబీసీల సాధికారత కోసం డేటాను ఉపయోగించాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన కార్యక్రమం దేశానికి దిశా నిర్దేశంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశంలోనే ప్రథమంగా మొదలు పెట్టి రికార్డ్ సృష్టిస్తూ విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ఈ మేరకు బీసీ కుల గణన సర్వే సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కూన సత్యం గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాగౌడ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# డా: గొంగళ్ల సంజీవరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రోగులకు పండ్లు పంపిణీ

**రాంబాగ్ ప్రకాష్ గౌడ్, సప్పిడి భాస్కర్**

కూకట్‌పల్లి, ఫిబ్రవరి18(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ లేబర్ సెల్ ఆధ్వర్యంలో ఐఎన్టీయుసీ ( ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) జాతీయ అధ్యక్షుడు,(ఐఎన్ యుసీ) ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కాన్ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ మంత్రి, మరియు మాజీ ఎంపీ రాజ్యసభ సభ్యులు, ఏఐసీసీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డా: గొంగళ్ల సంజీవరెడ్డి 95 వ జన్మదినం సందర్భంగా సనత్ నగర్ ఈఎస్ఐ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రాంబాగ్ ప్రకాష్ గౌడ్ ( చైర్మన్ - లేబర్ సెల్ ), సుజీత్ గాంధీ, కాందాడి సుదర్శన్ రెడ్డి, సప్పిడి భాస్కర్, కూన భరత్ గౌడ్, చంద్రయ్య గౌడ్, శివనారాయణ, ఆయిల శ్రీధర్ గౌడ్, ఎండీ నయీమ్, నాగ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్, జివిఆర్**



కూకట్ పల్లి, ఫిబ్రవరి 18(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజక వర్గం మూసాపేట్ లో నివాసం ఉండే , భూసాని శ్రావణి(36) రమేష్ గుప్త ఎర్రమంజిల్ లోని ఏఐజీ హాస్పటల్ లో చేరి ప్రసూతి సమయంలో చిన్న ప్రేగుకి చికిత్స చేశారు. చికిత్స అనంతరం వారు కూకట్ పల్లి లోని గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ను వారి కార్యాలయంలో సంప్రదించగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిదికి దరఖాస్తు చేశారు. ఈ నేపథ్యంలో వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రెండు చెక్కులు రూ.54 500,(21000o33500) రూపాయలను మంజూరు చేసిన ప్రభుత్వ నుండి చెక్కులను బండి రమేష్ మరియు జీవీఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ గుప్త కు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ కు, గొట్టిముక్కల వేంకటేశ్వర రావు కు కృతజ్ఞతలు తెలిపారు.



# మగ్గం నగర్ నుండి హెచ్ఎంటి రోడ్డుకు లింకు రోడ్డు ఏర్పాటు చేయాలని వినతి పత్రం

కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 18(వాయిస్ టుడే ): జగద్గిరిగుట్ట మగ్దుమ్ నగర్ సబ్ స్టేషన్ పక్కనుండి హెచ్ఎంటి పైప్ లైన్ రోడ్డు వరకు లింక్ రోడ్డు పొడిగించాలని దీనివలన లింకు రోడ్డుల వలన ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని జగద్గిరిగుట్టలో ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కులం హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డును ఏర్పాటు చేయాలని ఉప కమిషనర్ గాలరామారం మల్లయ్య జిహెచ్ఎంసి కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఐలయ్య వినతి పత్రం ఇచ్చారు స్పందించిన డిసి సర్వే జరిపి పరిశీలిస్తానని హామీ ఇచ్చారు.



# దుండిగల్ ప్రజలకు అండగా ఉంటా: కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద దుండిగల్ గ్రామ ప్రజలు తనతో కలిసి వారి సమస్యలను వివరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో దుండిగల్ గ్రామంలో సర్వే నెంబర్ 453,454 లలో ఆర్టిఓ ఆఫీస్ ఏర్పాటు కోసం కేటాయించిన 40 ఎకరాల భూమిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. బిఆర్ఎస్ నాయకులు మాకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇపిస్తామని మాయమాటలు చెప్పి మోసం చేసారన్నారు. దుండిగల్ గ్రామ ప్రజలు,రైతులు తమకు న్యాయం చేయాలని విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. దుండిగల్ గ్రామ ప్రజలు రైతులు అధైర్యపడవద్దు, మీ అందరికీ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమస్యను మన ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి.. మీ సమస్యను పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు దుండిగల్ మాజీ సర్పంచ్ కావాలి గణేష్ మాజీ ఎంపీటీసీ బండారి మహేష్ మాజీ వార్డు సభ్యులు పిట్లా నాగార్జున చెల్కల్ లక్ష్మణ్ పిట్లా సత్యనారాయణ మరియు నాయకులు ఆకుల ప్రేమకుమార్ పటేల్ దొంతి మహేశ్ ముదిరాజ్ తలారి రాజకుమార్ ముదిరాజ్ కావాలి శశి కుమార్ పండగ శ్రీశైలం ముదిరాజ్ చినంగి మల్లేష్ ఉప్పరి కృష్ణ పాటు పాల్గొన్నారు.



# కాలని అభివృద్ధికి సంక్షేమ సంఘం సభ్యులు కలిసికట్టుగా పని చేయాలి

**- ఎమ్మెల్యే కె.పి.వివేకానంద**

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 18(వాయిస్ టుడే) : పేట్ బాషీరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గార్డెన్ బస్తీ కొత్తగా ఎన్నికైన సంక్షేమ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, బస్తీ అభివృద్ధికి కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. అలాగే కాలని అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.. ఈ కార్యక్రమంలో కాలని సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి నిరుడు రాజేష్, ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్, కే శారద, కార్యనిర్వాహ అధ్యక్షురాలు సిహెచ్ దివ్య, కోశాధికారి సిహెచ్ సురేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి మహేశ్వర్, బి సిద్దేశ్వర్, జాయింట్ సెక్రెటరీ జి సందీప్, జి భరత్, జీ బన్నీ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# వికారాబాద్ నేషనల్ లెవెల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న చిన్నారులను సన్మానించిన బీఆర్ఎస్ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్‌చెరు పట్టణంలోని శాంతినగర్‌లో ఉన్న ఆర్యన్ (టెడ్డి బడ్డి) స్కూల్ విద్యార్థులు వైజాగ్ సెకండ్ ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే మరియు వికారాబాద్ నేషనల్ లెవెల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న వారికి బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరై సన్మానించి, వారికి మెడల్స్ మరియు సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కఠినమైన సాధన, పట్టుదల, మరియు నిరంతర కృషితో ఏ లక్ష్యమైనా సాధించవచ్చు. కరాటే కేవలం ఆట మాత్రమే కాదు, ఇది మానసిక స్థైర్యాన్ని, క్రమశిక్షణను, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధానం అని అన్నారు. మీరు సాధించిన ఈ విజయాలు మరింత గొప్ప అవకాశాలకు బాటలు వేస్తాయని, మీలో ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శన ఇచ్చే స్థాయికి ఎదగాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే ప్రధాన ఉపాధ్యాయులు మాస్టర్ లక్ష్మణ్ గారు, ఇన్చార్జి హసీనా, ఉపాధ్యాయులు యాదగిరి గారు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# రోడ్డుమీద అక్రమ నిర్మాణాలు.. పట్టించుకోని అధికారులు?





**ఓ భూ కబ్జాదారుడు నెలకు15 వేల రూపాయలు అద్దె వసూలు...? జిహెచ్ఎంసి అధికారుల వాటా ఎంత అంటున్న ప్రజలు...?**

**భూ అక్రమ దారుడు నాలుగేళ్లలో ప్రభుత్వ భూములపై కోటి రూపాయల పైనే వసూలు అంటున్న ప్రజలు....?**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి:- రోడ్డుమీద అక్రమ నిర్మాణాలు.. పట్టించుకోని అధికారుల పరిస్థితి.. నాగోల్ రోడ్డు ఎంట్రెన్స్లో ఉప్పల్ భగాయత్తు100 ఫీట్లు రోడ్డులో

ఓ భూ కబ్జాదారుడు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని డబ్బా వేసి నెలకు10,నుంచి 15 వేల రూపాయలు అద్దె వసూలు.. చేస్తూన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందులో జిహెచ్ఎంసి అధికారులకు వాటా ఎంత ఇస్తున్నాడో కానీ.. ఈ భూ అక్రమదారునికి అధికారులు అండగా నిలుస్తున్నారని ఉప్పల్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ హెచ్ఎండిఎ లేఔట్ భగా యత్తులో నాగోల్ రోడ్డుకి ఇరువైపులా ప్రభుత్వ పార్కు భూములలో పాగాలు వేసి నెలకు రెండు లక్షల రూపాయలు వసూలు చేసి,గత నాలుగు సంవత్సరాలుగా కోటి రూపాయల పైననే సంపాదించిన ఘనత ఆ భూకబ్జాదారునికి దక్కిందని చెప్పవచ్చును. ఉప్పల్ భగాయత్తులో సొసైటీ కమిటీలో బాధ్యుడిగా ఉండి ఇలాంటి అక్రమాలకు పాటుపడడం సబబు కాదని....ఆ నోట ఈ నోట తెలుసుకున్న కార్పొరేటర్ గత సంవత్సరం డిసెంబర్ నెల 17 న సంబంధిత ఉప్పల్ కార్పొరేటర్ ప్రతినిధితో జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ అధికారులకు ఫిర్యాదు చేయడంతో వాటిని సీజ్ చేసి, మరికొన్ని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. కాగా జిహెచ్ఎంసి అధికారులు మరికొన్ని ప్రాంతాలలో బండల షాపులను తూతూ మంత్రంగా కూల్చడం, యధావిధిగా బండల షాపుల యజమానులు, జిహెచ్ఎంసి అధికారులతో ఒప్పందము కుదుర్చుకుని మళ్లీ యధావిధిగా ప్రభుత్వ భూమిలో తమ వ్యాపారాలు జోరుగా నడిపిస్తున్నట్లు, అందుకు భూ ఆక్రమణదారుడు మద్దతు ఉన్నట్లు పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కాగా నాగోల్ రోడ్డు రోడ్డుకు అవతల భాగంలో మూడు వేల గజాల ప్రభుత్వ పార్కు స్థలంలో వినాయక విగ్రహాల తయారీ దుకాణంలో జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేశారు. దీంతో సీజ్ చేసిన స్థలాన్ని వదిలిపెట్టి వ్యాపారస్తులు మరొక ద్వారం ఏర్పాటు చేసుకుని వ్యాపారాన్ని యధావిధిగా నడిపిస్తుంటే... " వాయిస్ టుడే దినపత్రిక " జనవరి 29న వార్తను ప్రచురించడంతో సంబంధిత జిహెచ్ఎంసి,హెచ్ఎండి అధికారులు అట్టి వ్యాపార సముదాయాన్ని పూర్తిగా మూసి వేయించి మరొక్కసారి వ్యాపారాన్ని కొనసాగిస్తే పోలీసు కేసులు పెడతామని బెదిరించడంతో ఆ వ్యాపారాన్ని పూర్తిగా మూసివేసినట్లు తెలిసింది. కాగా ఈ 100 ఫీట్ల రోడ్డులో డబ్బాలు వేసి వాటి వద్ద వేల రూపాయల నెలకు అద్దె తీసుకుని తమ దందాను రియాల్టర్లు యధావిధిగా నడిపిస్తున్నా సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు వాటిని ఎందుకు తొలగించడం లేదని, వీరికి ఏమి సంబంధం ఉందని, ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ అధికారులు ఎందుకు స్పందించడం లేదని,ఆరు బండల షాపుల యజమానులు ప్రభుత్వ భూమిలో తమ వ్యాపారాలను యధావిధిగా కొనసాగిస్తుండడంతో వాటిని ఎందుకు తొలగించడం లేదని, వారి సంపాదనలో జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ అధికారులకు వాటాలు ఎంత ఉన్నాయని ప్రజల రుసరుసలు వినిపిస్తున్నాయి. ఇకనైనా సంబంధిత జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ అధికారులు స్పందించి అక్రమంగా ఆక్రమించుకున్న బండల షాపుల యజమానుల స్థలాన్ని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ భూమిగా గుర్తించి సరిహద్దులు నాటుకొని ప్రభుత్వ భూమిగా బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఉప్పల్ భగాయత్ హెచ్ఎండి లేఅవుట్లో సొసైటీ కమిటీలో బాధ్యుడిగా ఉన్న నాయకుడు ప్రభుత్వ భూములు ఆక్రమణ గురి అవుతే.. వాటిని కాపాడేది పోయి.. ఏయ్.. ఏమనుకున్నారు..మా భూములు.. మా ఇష్టం.. అన్న చందంగా వ్యవహరిస్తే ఉప్పల్ ప్రజలు ఎవరు ఊరుకుంటారని ప్రజల ఆవేదన వినిపిస్తున్నాయి. ఉప్పల్ భగయత్ హెచ్ఎండిఏ లేఅవుట్ లో ప్రభుత్వ పార్కులు, ఇతరతర భూములు అక్రమంగా గురి కాకుండా సంబంధిత ఉప్పల్ కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్ రెడ్డి స్పందించి ప్రభుత్వ జిహెచ్ఎంసి, హెచ్ఎండిఏ అధికారులకు ఆదేశాలిస్తూ ప్రభుత్వ భూములను కాపాడి సరిహద్దులు నాటించి, నోటీసు బోర్డులు ఏర్పాటు చేయాలని వారిని ఉప్పల్ ప్రజలు సవినయంగా కోరుతున్నారు.



## ప్రజా ప్రభుత్వం హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించడానికి ఈవీ పాలసీ తీసుకొచ్చాం

**ఈవీ వాహనాలను ప్రజలు ప్రోత్సహించాలి**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

కూకట్‌పల్లి, ఫిబ్రవరి 18(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని న్యూ బోయిన్ పల్లిలోని నెక్స షోరూంలో ఇ విటారమై ఎలక్ట్రానిక్స్ కార్ ను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ సురేష్ బాబు, సీఈఓ హరేరామ సింగ్, సీనియర్ మేనేజర్ రమణ రెడ్డి, రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఈవీ పాలసీ వాహనదారుల్ని ఆకర్షిస్తుండడంతో కార్లు, ఆటోలు, మోటార్ సైకిళ్ళ కొనుగోలు క్రమంగా పెరుగుతోందని,పెట్రోల్, డీజీల్ తో నడిచే వాహనాల వల్ల కాలుష్యం పెరుగుతోదంటూ రాష్ట్ర ప్రభుత్వం ఈవీ కొత్త పాలసీ విధానాన్ని అముల్లోకి తెచ్చిందని అన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రోడ్ టాక్స్ తో పాటు రిజిస్ట్రేషన్ చార్జీలను తగ్గిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని డీజిల్ వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రవేశపెట్టనుంది. ఆదాయం కంటే హైదరాబాద్‌లో నివసించే ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్చేందుకు పలు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని, కాలుష్యం కారణంగా ఢిల్లీ ప్రజలు ఇప్పటికే అనేక ఇబ్బందులు పడుతున్నారని సమస్య చాలా తీవ్రంగా మారిందని, హైదరాబాద్‌లో అలాంటి పరిస్థితి రాకుండా తెలంగాణ ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోంది అని తెలిపారు. తెలంగాణ ఎలా అభివృద్ధి చెందుతుందో, రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయాలు, విధానాలు తీసుకుంటుందో ప్రపంచ వ్యాప్తంగా అందరూ ఆసక్తిగా గమనిస్తున్నారు. ఎలక్ట్రిక్ వాహనాల స్వీకరణను ప్రోత్సహించడానికి అనేక ప్రాంతాలలో ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రాజ్ పుత్, హేమంత్, గజానంద్ శేఖర్, రాము గౌడ్ మరియు నెక్స షో రూమ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికై మజ్దూర్ యూనియన్ నిరాహార దీక్ష

సికింద్రాబాద్, ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి): రైల్వే కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు మంగళవారం సికింద్రాబాద్ రైల్ నిలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు.మజ్దూర్ యూనియన్ జోనల్ ప్రెసిడెంట్ కాల్వ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జనరల్ సెక్రెటరీ శంకర్ రావు మాట్లాడుతూ రైల్వేలో ఖాళీలు భర్తీ చేయాలని,రన్నింగ్ స్టాఫ్ డీఏ కి అనుగుణంగా అలావెన్స్ పెంచాలని,ఇంజినీరింగ్ కార్మకులకు రిస్క్ అలావెన్స్ పెంచాలని, బ్రిటిష్ కాలం నాటి మ్యానువల్స్ మార్చి ఇంజినీరింగ్ కార్మికులపైన పని భారం తగ్గించాలని, ఇంజినీరింగ్ లో పని చేస్తున్న మహిళలకు ఇతర డిపార్ట్ మెంట్ లోకి ట్రాన్సఫర్ అయ్యో అవకాశం కల్పించాలని కోరారు. అనేక సమస్యలు పరిష్కారం చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తక్షణమే పరిష్కారం చేయాలనీ డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్కుమార్ జైన్కు సమస్యలతో కూడినవినతి పత్రాన్నిఅందజేశారు. ఈ నిరాహార దీక్షాకార్యక్రమంలో మజ్దూర్ యూనియన్ నాయకులు మురళీధర్, సరోజినీ రెడ్డి ,రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి ,రవీందర్, సంజీవయ్య, బుచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్రిమిలేయర్ రద్దుకై మంత్రివర్గ కమిటీ నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలి

**ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్‌ను అమలు చేయాలి**

**తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ..**



సికింద్రాబాద్, ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే ప్రతినిది): క్రిమిలేయర్ రద్దు చేయాలని తెలంగాణ మంత్రివర్గ కమిటీ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి చైర్మన్ క్రాంతికర్ పోకల కిరణ్ మాదిగ డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల కోట పెంచాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బర్కత్పుర లోని మహాకూటమి సామాజిక భవన్ లో పోకల కిరణ్ మాదిగ దండోరా ధర్మదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పోకల కిరణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ.. ఎంతో వెనుకబడిన అణగారిన ప్రజలు దారిద్య రేఖకు దిగువన ఉన్న ఎస్సీ కుటుంబాలు ఏ ప్రయోజనాలను పొందలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ రిజర్వేషన్ల ప్రయోజనాలు ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ వంటి అత్యున్నత సర్వీస్ లో ఉన్న కుటుంబాలు మాత్రమే అనుభవిస్తున్నాయని తెలిపారు. క్రిమిలేయర్ విధానం అమలు చేయడం ద్వారా ఎస్సీ విద్యార్థులకు మెరుగైన అవకాశాలతో పాటు పేద వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు. కానీ క్రిమిలేయర్ సిఫారసులను అడ్డుకుంటున్న ఎస్సీ వర్గీకరణ పై వేసిన మంత్రివర్గ కమిటీ లో నుండి దామోదర్ రాజనర్సింహ, మల్లు రవిని తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత జనాభా గణాంకల ప్రకారం ఎస్సీ రిజర్వేషన్ కోటను పెంచాలని కోరారు. ఎస్సీ రిజర్వేషన్లలో క్రిమిలేయర్ ను అమలు చేయాలని సుప్రీంకోర్టు ఏడు మంది సభ్యుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు, ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అత్తర్ సిఫారసులను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దీక్షకార్యక్రమం లో మాదిగ మేధావుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆరెపల్లి రాజేందర్, గొల్లపల్లి దయానంద రావు, డాక్టర్ కళ్యాణి ప్రేమ్ రాజ్, కొండ్ర రాజు, జగదీష్, మాస్టర్ జి, శ్రీధర్ రమేష్, అంజని, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహా చికెన్ పరిశ్రమపై కఠిన చర్యలు తీసుకోండి

**ఢిల్లీ జాతీయ మానవ హక్కుల కమిషన్లో రాచాల ఫిర్యాదు**

**నీరు, జీవనోపాధి మరియు ఆస్తి హక్కు ఉల్లంఘనలకు పాల్పడుతున్న కంపెనీ**

**బాధిత రైతులు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు**

**ఆరోగ్యం మరియు స్వచ్ఛమైన పర్యావరణ హక్కు సైతం ఉల్లంఘన**

**తక్షణమే జోక్యం చేసుకుని విచారణ జరపాలి**

**బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



హైదరాబాద్ : ఫిబ్రవరి18 ( వాయిస్ టుడే) : ప్రాథమిక హక్కులు, పర్యావరణ చట్టాలు మరియు ప్రజారోగ్య భద్రత విషయంలో తీవ్ర ఉల్లంఘనలకు పాల్పడుతున్న స్నేహా చికెన్ పరిశ్రమ అరాచకాలపై తక్షణం జోక్యం చేసుకుని మానవ హక్కులను కాపాడాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ జాతీయ మానవ హక్కుల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం న్యూఢిల్లీ మానవ్ అధికార్ భవన్లో జాతీయ మానవ హక్కుల కమిషన్ కు స్నేహా చికెన్ పరిశ్రమ అరాచకాలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్ జిల్లా, అడ్డాకులలో ఉన్న స్నేహా చికెన్ ఇండస్ట్రీస్ తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతుందని, అనధికారిక నీటి వెలికితీత, ప్రభుత్వ భూమి ఆక్రమణ మరియు పర్యావరణ కాలుష్యంతో సహా ఈ పరిశ్రమ యొక్క చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు స్థానిక రైతులు, నివాసితులు మరియు అట్టడుగు వర్గాలకు తీవ్ర కష్టాలను తెచ్చిపెట్టాయన్నారు.

బాధిత వ్యక్తులు అనేకసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, స్థానిక అధికారులు ఎటువంటి కఠినమైన చర్యలు తీసుకోలేదని, దీంతో పరిశ్రమ చట్టవిరుద్ధమైన మరియు అమానవీయ పద్ధతులను ఎదేచ్ఛగా కొనసాగిస్తుందని, తద్వారా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించడం, జీవనోపాధి, స్వచ్ఛమైన నీరు మరియు కాలుష్య రహిత వాతావరణం యొక్క ప్రాథమిక హక్కులను ఉల్లాఘించిందని కమిషన్ కు వివరించారు. కాబట్టి, జాతీయ మానవ హక్కుల కమిషన్ (NHRC) తక్షణమే జోక్యం చేసుకుని, విచారణ జరిపి, బాధిత వ్యక్తుల హక్కులను పరిరక్షించడానికి తగిన చర్య తీసుకోవాలని కోరారు.

### 1) నీరు మరియు జీవనోపాధి ఉల్లంఘన

తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో గల శంకర సముద్రం రిజర్వాయర్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా స్నేహా చికెన్ పరిశ్రమ అక్రమంగా నీటిని తీసుకెళ్తూ నీరు మరియు జీవనోపాధి హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతోందని, తాగునీరు, సాగునీరు కోసం రిజర్వాయరుపై ఆధారపడిన రైతులు తీవ్రంగా నష్టపోయారని, ఫలితంగా ఈ ప్రాంతంలో పంటలు దెబ్బతినడం, ఆర్థిక నష్టాలు మరియు నీటి కొరత ఏర్పడిందన్నారు.

ప్రజా నీటి వనరులను పారిశ్రామికంగా దోపిడీ చేయడం అనేది నీటిపై ప్రాథమిక హక్కును ఉల్లఘించినట్లేనని వివిధ సందర్భాలలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు.

### 2) ఆస్తి హక్కు ఉల్లంఘన

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో స్నేహా చికెన్ ఇండస్ట్రీస్ ప్రభుత్వ భూమిని సరైన అనుమతి లేకుండా అక్రమంగా ఆక్రమించి ఆస్తి హక్కు ఉల్లంఘనలకు పాల్పడిందనారు.

ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించడం వల్ల పేద, భూమిలేని రైతులకు ప్రభుత్వం కేటాయించిన భూముల్లో హక్కు లేకుండా పోయిందని, వ్యవసాయ మరియు సామాజిక ప్రయోజనాల కోసం ఉద్దేశించిన భూములను అక్రమంగా ఆక్రమించడంపై రైతులు మరియు స్థానిక నివాసితులు పదేపదే ఆందోళనలు చేపట్టారని, అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించాలని కమిషన్ ను కోరారు.

### 3) ఆరోగ్యం మరియు స్వచ్ఛమైన పర్యావరణ హక్కు ఉల్లంఘన

స్నేహా చికెన్ ఇండస్ట్రీస్ శుద్ధి చేయని పారిశ్రామిక వ్యర్థాలు మరియు కాలుష్య కారకాలను సమీపంలోని నీటి వనరులు, నేల మరియు గాలిలోకి విడుదల చేస్తూ ఆరోగ్యం మరియు స్వచ్ఛమైన పర్యావరణ హక్కు ఉల్లంఘనలకు పాల్పడుతోందని, ఇది స్థానిక నివాసితులకు కాలుష్యం మరియు తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలకు దారితీస్తుందన్నారు.

పారిశ్రామిక కాలుష్య కారకాలను నిరంతరం బహిర్గతం చేయడం వల్ల పిల్లలు మరియు వృద్ధులతో సహా స్థానిక నివాసితులు శ్వాసకోశ వ్యాధులు, నీటి ద్వారా వచ్చే ఇన్ఫెక్షన్లు మరియు ఇతర అనారోగ్యాలతో బాధపడుతున్నారన్నారు. సరైన వ్యర్థ పదార్థాల నిర్వహణ పద్ధతులను అనుసరించడంలో పరిశ్రమ వైఫల్యం కాలుష్య స్థాయిలను మరింత దిగజార్చిందని, ఆరోగ్యకరమైన మరియు కాలుష్య రహిత పర్యావరణానికి నివాసితుల హక్కును ఉల్లంఘించిందని పేర్కొన్నారు.

### 4) న్యాయ హక్కు ఉల్లంఘన

బాధిత రైతులు మరియు గ్రామస్తులు అనేక ఫిర్యాదులు చేసినప్పటికీ, స్థానిక అధికారులు స్నేహా చికెన్ ఇండస్ట్రీస్‌పై ఎటువంటి చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని, చట్టపరమైన ఆశ్రయం మరియు న్యాయం కోసం నివాసితుల హక్కును అధికారులు ఉల్లంఘించారన్నారు. పరిశ్రమ సరైన పర్యావరణ అనుమతులు, నీటి అనుమతులు మరియు భూ వినియోగ ఆమోదాలు లేకుండా కార్యకలాపాలు కొనసాగిస్తూ దోపిడీ చేస్తుందన్నారు.

స్థానిక అధికారుల తీరుపై మానవ హక్కుల విచారణను నిర్వహించడంతో పాటు బాధ్యతాయుతమైన అధికారులను జవాబుదారీగా ఉంచి, బాధిత వ్యక్తులకు న్యాయమైన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

కావున స్నేహా చికెన్ పరిశ్రమకు వల్ల జరిగిన పర్యావరణ మరియు మానవ హక్కుల ఉల్లంఘనలపై తక్షణ విచారణ జరిపి సంస్థ యొక్క చట్టవిరుద్ధమైన పద్ధతుల కారణంగా ప్రజల ఆరోగ్యం మరియు జీవనోపాధికి ప్రమాదం ఏర్పడిన బాధిత రైతులు, కార్మికులు మరియు నివాసితులకు పునరావాసం మరియు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ కు విన్నవించారు.

# గాంధీభవన్ తలుపు తట్టిన ప్రతి వారి సమస్య తీర్చే ప్రయత్నం చేస్తాం.....

### ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలన్నీ నెరవేర్చుతాం

### ఆర్.ఎం.పి పి.ఎం.పి వ్యవస్థ అనేది గ్రామాల్లో ఫౌండేషన్

### టీపీసీసీ అధికార ప్రతినిధి మహేష్ కుమార్ గౌడ్...



సికింద్రాబాద్, ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి) :గాంధీ భవన్ తలుపు తట్టిన ప్రతి వారి సమస్యను తీర్చే ప్రయత్నం చేస్తామని, ఎన్నికల ముందు మేనిఫెస్టో లో పెట్టిన హామీలను నెరవేరుస్తామని ఎమ్మెల్సీ, టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మంగళవారం రోజు తెలంగాణ ఆర్.ఎం.పి. పి.ఎం.పి సంఘాల ఉమ్మడి వేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద గల ధర్నా చౌక్ లో గుర్తింపుకై గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభ ను నిర్వహించారు. ఈ సభకు టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. పది సంవత్సరాలు సంసారం నడిపి సమస్యల్ని గాలికి వదిలేసి నట్టుగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్ఎంపీ పీఎంపీల సమస్యను గాలికి వదిలేసిందని, కనీసం ప్రజలు సమస్యలు విన్న వించుకునే అవకాశం కూడా ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అని అందరి భాగస్వామ్యంతో నడుస్తున్న ప్రభుత్వం అని అన్నారు. గత 10 ఏళ్ల పాలనలో యావత్ వైద్యరంగం దెబ్బతిందని, మొత్తం ప్రైమరీ హెల్త్ సెంటర్లు మంటగలిసిపోయాయని అన్నారు. ఆర్ఎంపీ పీఎంపీ వ్యవస్థ అనేది గ్రామాల్లో వైద్య వ్యవస్థకు ఫౌండేషన్ అని, ప్రతి మారు మూల గ్రామాల్లో సైతం బీద వారికి వైద్యం అందేలా చూస్తామని చెప్పారు. ప్రతి గ్రామాల్లో ఎంబిబిఎస్ డాక్టర్లు ఉండరని ఆర్ఎంపీపీ ఎంపీలు అవసరమని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రయారిటీ వ్యవసాయంతో పాటు విద్యా, వైద్య రంగమని, విద్యాపరంగా రాష్ట్రం అభివృద్ధి చెందాలని 57 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ 130కోట్లు ఇస్తున్నమని, వైద్య పరంగా ప్రతి బీద వాడికి చేరువలో వైద్యం ఉండాలని ఆశయంతో ప్రైమరీ హెల్త్ సెంటర్ నుండి నిమ్స్ వరకు ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. మెడికల్ కౌన్సిల్ అనేది చాలా నిక్కచ్చిగా వెళ్లే సంస్థ అని గ్రామాలో వైద్యం అనేది శాస్త్రీయబద్ధంగా ఉండాలనేదే మెడికల్ కౌన్సిల్ ఆయశయం అని చెప్పారు. గ్రామాల్లో కొంతమంది ఆర్ఎంపి డాక్టలు సర్జరీ చేశారని తీసి తెలియని వైద్యం చేయడం వల్ల రోగులు చనిపోయారని అలాంటి వైద్యం చేసే ఆర్.ఎం.పి పి.ఎం.పి ల వల్లే మిగతా వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇలాంటి వన్ని అధిగమించేందుకు మీలాంటి వారికి ట్రైనింగ్ ఇవ్వాలని క్రితం రోజుల్లో ఇచ్చామని తెలిపారు. గ్రామాల్లో ఆర్ఎంపీ పిఎంపీ లు పరిమితులకు లోబడి వైద్యం చేయాలని సూచించారు. గత ప్రభుత్వం వదిలేసి నట్టుగా వదిలే ప్రసక్తే లేదని, ప్రతి సమస్యను తీర్చాలన్న ఉద్దేశంలో ఉన్నామని కొంత సమయం తీసుకున్న సమస్యలను వీలైనంత త్వరగా తీరుస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా చూస్తానన్నారు.

ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ.... గత ప్రభుత్వంతో మాట్లాడడానికి వెసులుబాటు ఉండేది కాదని, కానీ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వానికి మాట్లాడానికి అనేక వేదికలు ఉన్నాయని, ముఖ్యమంత్రిని, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిని సంప్రదించినప్పుడు ఆర్ఎంపి పిఎంపీల కోరికలు డిమాండ్లు న్యాయమైనవన్నీ ఒక పద్ధతి ప్రకారం అమలు చేసే దిశగా ఆలోచిస్తున్నట్లు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఈ ప్రయత్నాలన్ని ప్రభుత్వం వైద్య వ్యవస్థను బలోపేతం చేయడానికి గ్రామీణ స్థాయిలో ప్రాథమిక వైద్యం అందించడానికి జరుగుతున్న ప్రయత్నం మాత్రమే అని అసోసియేషన్ల ఐఎంఎస్ ఇండియన్ మెడికల్ కౌన్సిల్ తో సంప్రదించాలని సూచించారు.

మెడికల్ కౌన్సిల్ వారు చేసే దాడుల వల్ల ఆర్ఎంపి, పిఎంపీలు నకిలీలని తప్పుడు ప్రచారం ప్రజల్లోకి వెళు తుందని, ఫార్మసిటికల్, మెడికల్ మాఫియా ల ను వదిలేసి మెడికల్ కౌన్సిల్ వారు ఆర్ఎంపీ, పిఎంపీ ల పైన దాడులు చేయడం మానుకోవాలని, మేము సామాజిక వైద్య సేవకులం ప్రజల కోసం, ప్రజల ఆరోగ్యం కోసం పనిచేస్తున్నామని ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి, సహకరిస్తే తెలంగాణను ఆరోగ్య ప్రజా తెలంగాణ సాధిస్తామని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి గ్రామీణ వైద్యుల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ జి గోవింద్ రెడ్డి, జన విజ్ఞాన వేదిక జాతీయ నాయకులు డాక్టర్ బి బ్రహ్మారెడ్డి, విజ్ఞాన దర్శిని రమేష్, తెలంగాణ అనుభవిద్యులు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్, తెలంగాణ పట్టణ గ్రామీణ వైద్యుల ఐక్యవేదిక అధ్యక్షులు చోల్లేటి బాల బ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శి గుండ్ల బాలరాజ్ పిఎంపి అధ్యక్షులు పులగం మోహన్ పారామెడికల్ కమ్యూనిటీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఉక్కుల అశోక్, కీలుకాని భాస్కర్ పలు గ్రామాల నుండి ఆర్.ఎం.పి పి.ఎం.పి లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత ఆశయాలను సాధిస్తూ ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి ఎదగాలి

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి) :- శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత ఆశయాలను సాధిస్తూ ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి ఎదగాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని రావిభద్ర రెడ్డి గార్డెన్స్ నందు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ , బంజారా ఉత్సవ కమిటీ ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సద్గురు సంతా సేవాలాల్ మహారాజ్ ఆశయాలను, వారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని జీవితంలో భారత పౌరులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని, ముఖ్యంగా ఆర్థికంగా ఎదగాలంటే ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా మంచి మార్గంలో నడవాలని అన్నారు. సంత్ సేవాలాల్ బంజారా వారి కొరకే కాకుండా యావత్ జాతికి కూడా ఆయన మార్గదర్శం అన్నారు. ముఖ్యంగా పేద స్థితి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తర తరాలు మార్చేది చదువు ఒక్కటే అని కలెక్టర్ హితవు పలికారు. జీవితంలో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో ఒక మంచి పేరు తెచ్చుకొని , తల్లిదండ్రులకు ఒక మంచి పేరు తెచ్చే విధముగా విద్యార్థులు చదవాలని, జీవితంలో ముఖ్యంగా పదవ తరగతి అనేది చాలా కీలకమైనదని దానికి అనుగుణంగా జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి పదవ తరగతి చదివే విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శోభ రాణి, టిజి ఓ ఎస్ కోశాధికారి ఉపేందర్ రెడ్డి,ఎమ్మార్వో,ఎంపీడీవో బంజారా ఉత్సవ కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

# మినిమం టైం స్కేల్‌నీ అమలుపరచాలి

### మానవీయ దృక్పథంతో రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలి

### పలు సమస్యల పరిష్కారానికై ఓయూ వి.సి కి వినతిపత్రం




సికింద్రాబాద్, ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓయూ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమం టైంస్కేల్ ను అమలు చేయాలని, రెగ్యులర్ ఉద్యోగుల మాదిరిగా రిటైర్మెంట్ వయోపరిమితిని 61 సంవత్సరాల వరకు నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు వర్తింపజేయాలని తెలంగాణా రాష్ట్ర నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం మంగళవారం రోజు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉపకులపతి కుమార్ మొలుగారం ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ ఒక కాంట్రాక్ట్ ఉద్యోగి రిటైర్మెంట్ అయిన రోజు ఇంటికి కాళీ చేతులతో వెళ్లడం తీవ్ర ఆవేదన, దుఖః తో మనోవేదనకు గురికావాల్సి వస్తుందనీ, తెలంగాణా రాష్ట్రం లో ఉన్న మిగతా విశ్వవిద్యాలయాలలో రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను కాంట్రాక్ట్ ఉద్యోగులకు మానవీయకోణం తో ఇస్తున్నారనీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం లో నూ అమలు చేయాలని విజ్ఞప్తి చేసామన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల అందరి పూర్తి స్థాయి జాబితాను ప్రభుత్వ పెద్దలకు అందజేయడం జరిగిందని అట్టి జాబితాను వైస్ ఛాన్సలర్ కి అందివ్వడం జరిగినదన్నారు. ఈనెల 21వ తేదీ శుక్రవారం నాడు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణా రాష్ట్ర నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి సదస్సును నిర్వహిస్తున్నామని అట్టి సదస్సుకు ఆహ్వానించడం జరిగిందన్నారు. అందుకు గాను వైస్ ఛాన్సలర్ సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్. అసోసియేషన్ చైర్మెన్ సూర్యచందర్, అధ్యక్షుడు కట్టా వెంకటేష్, కో.కన్వీనర్ చేర్యాల శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీస్: యస్.అరుణ్ కుమార్, తక్కెళ్ల చేతన్, వైస్ ప్రెసిడెంట్ కట్కూరి శ్రీకాంత్, జంగయ్య, మన్మోహన్, సెక్రెటరీ యం. శ్రీనివాస్ రెడ్డీ, తదితరులు పాల్గొన్నారు.



## ఫుట్ పాత్ వ్యాపారులపై ప్రభుత్వం దౌర్జన్యం చేస్తుంది: కార్పొరేటర్ సునీత

సికింద్రాబాద్, ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే ప్రతినిది): పొట్టకూటి కోసం రోడ్డుపై వ్యాపారాలను నిర్వహించుకునే వారిపై జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, జిహెచ్ఎంసి అధికారులు దౌర్జన్యం చేయడం సరికాదని మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మెట్టుగూడ డివిజన్ లోని ఆలుగడ్డ బావి వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన షెడ్ లలో వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వారిని జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావు, ఇతర అధికారులు ఖాళీ చేయించేందుకు మంగళవారం అక్కడికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న మెట్టుగూడ కార్పొరేటర్ అక్కడికి చేరుకొని వ్యాపారాలు నిర్వహించుకునే చిరు వ్యాపారస్తులను ఖాళీ చేయించడం సరికాదని అన్నారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు, జిహెచ్ఎంసి అధికారులు అత్యుత్సాహంతో వ్యవహరిస్తున్నారని తెలిపారు. రోడ్డుపై పొట్టకూటికోసం వ్యాపారాలు నిర్వహించుకునే వారిని చిత్రహింసలకు గురి చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా చిరు వ్యాపారులకు ఇబ్బంది కలిగితే ఊరుకునేది లేదని ఆమె అధికారులను హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిరు వ్యాపారులపై కక్ష్య సాధింపు ధోరణిని అవలంబిస్తుందని ఆమె స్పష్టం చేశారు. చిరు వ్యాపారులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినప్పటి నుండి అన్ని వర్గాలను హింసిస్తుందని, ఇది ప్రభుత్వ పతనానికి నిదర్శనమని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల, జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఓట్లతోనే ప్రజలు బుద్ధి చెబుతారని ఆమె తెలియజేశారు.



## ఇంజనీరింగ్ బి కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలి

### డొనేషన్ల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

### ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

సికింద్రాబాద్ ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి): డొనేషన్ల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని, బి కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలనీ రాష్ట్ర ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ఇటికాల పురుషోత్తం ని కలిసి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ..

రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల పేరుతో అధిక దోపిడి చేస్తున్నాయనీ, యాజమాన్యకోట సీట్లను లక్షల రూపాయలకు అమ్ముకుంటూ విద్యా వ్యాపారం చేస్తున్నాయని అన్నారు. డిమాండ్ ఉన్న కోర్సు సీట్లకు ఇష్టానుసారంగా భారీగా ఫీజులు పెంచుతున్నారని, సీట్లను బ్లాక్ లో పెడుతూ మెరిట్ విద్యార్థులకు ఇవ్వకుండా లక్షల రూపాయల ఫీజులు కట్టే వారికి సీట్లు ఇస్తున్నారని కొన్ని కోర్సులకు విపరీతమైన డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఆ సీట్లకు అడ్మీషన్ల కొరత సృష్టించి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి లక్షల రూపాయల ఫీజులు రాబడుతున్నా రన్నారు. ఇంజనీరింగ్ కళాశాలలు యాజమాన్య సీట్ల భర్తీలో భారీగా అక్రమాలు చేస్తున్నాయని అనేక ఇంజనీరింగ్ కళాశాలలు నిబంధనలు పాటించడం లేదని అధికారులు తనిఖీలకు వెళ్ళే సమయంలోనే విద్యార్హత కలిగిన టీచింగ్ సిబ్బందిని తాత్కాలికంగా నియమించుకుంటూ అనంతరం విద్యార్హత లేనివారితో కళాశాలలు నిర్వాహణ చేస్తూ, పలు ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని, అందువలన “బి” కేటగిరి సీట్లను కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలనీ కోరడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్, ఉపాధ్యక్షుడు గ్యార క్రాంతి పాల్గొన్నారు.

## ప్రయాణికులకు విజ్ఞప్తి

### ట్రావెల్ అడ్వయిజరీ విడుదల చేసిన ద.మ రైల్వే

హైదరాబాద్: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనుల్లో భాగంగా ప్రయాణికులకు ఎదురవుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని దక్షిణ మధ్య రైల్వే మంగళవారం పలు సూచనలు జారీ చేసింది. ఉత్తరం వైపు ఉన్న స్టేషన్ భవనం కూల్చివేత, కొత్త నిర్మాణం నేపథ్యంలో ప్రవేశ, నిర్గమన మార్గాలు, ప్రయాణికులకు అందించే సదుపాయాల గురించి ఇందులో వివరించింది.

ప్లాట్‌ఫామ్ నంబర్-1లోని గేట్ నంబర్-2 (గణేష్ ఆలయం పక్కన) కొత్త ప్రవేశమార్గం తెరిచారు.

నాలుగో నంబర్ ప్రవేశమార్గాన్ని మూసివేసి గేట్ నంబర్ 3, 3బీ(స్వాతి హోటల్ ఎదురుగా), పదో నంబర్ ప్లాట్‌ఫామ్‌కు వెళ్లేందుకు గేట్ నంబర్ 8 (బోయిగూడ మార్గంలో) ప్రవేశమార్గాలను ఏర్పాటు చేశారు. ఇక్కడే మరో జనరల్ బుకింగ్ కౌంటర్ ఏర్పాటు చేశారు. కుంభమేళా స్పెషల్ ట్రైన్ల రాకపోకలతో అవాంఛనీయ ఘటనలు జరగకుండా 24 గంటల పాటు కమర్షియల్ ఇన్‌స్పెక్టర్లు పర్యవేక్షించనున్నారు.

రైలు వచ్చే ప్లాట్‌ఫామ్ నంబర్‌ను ముందుగానే ప్రకటించనున్నారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 19 ఫిబ్రవరి 2025

## చెంచు రత్నయ్యకు డాక్టరేట్



ఖమ్మం ఫిబ్రవరి 18 వాయిస్ టుడే : స్థానిక ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల లో జువాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న బంగారు చెంచురత్నయ్యకు , తిరుపతి, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం, డాక్టరేట్ ప్రకటిస్తూ, యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారిక ఉత్తర్వులు జారీ చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా ,అభినందన పూర్వక ప్రకటన లో తెలిపారు.ఎస్.వి యూనివర్సిటీ జువాలజీ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ ఏ.ఉషారాణి పర్యవేక్షణలో "ఆర్సినిక్ ఇండ్యూస్డ్ టాక్సీ సిటీ అండ్ ఇట్స్ బయో కెమికల్ ఎఫెక్ట్ ఆన్ ది సెలెక్టెడ్ టిష్యూ స్ ఆఫ్ మెల్ ఆల్బినో ర్యాట్" అనే అంశంపై పరిశోధనా సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్.వి.జువాలజీ బోర్డు ఆఫ్ స్టడీస్ అధిపతి ప్రొఫెసర్ ఎస్.కిషోర్, కళాశాల విభాగాధిపతి, ఐ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డా.సునంద , అధ్యాపకులు బి.కవిత, ఎం.శ్రీనివాస శరీన్ ,బి.వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ సైన్సెస్ డా.బానోత్ రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ డా.బి.శ్రీనివాస్, వివిధ విభాగాల అధ్యాపకులు డా.చెంచు రత్నయ్యకు అభినందనలు తెలిపారు.



## బాధితురాలు లక్ష్మీ కి న్యాయం జరగాలి

### వీర నారి మణుల. ఆశయ సాధన సమితి డిమాండ్

ఖమ్మం ఫిబ్రవరి 18 ( వాయిస్ టుడే): బాధిత మహిళ పందుల లక్ష్మి కు న్యాయం చేకూర్చాలని వీరనారీమణుల ఆశయ సాధన సమితి డిమాండ్ చేసింది. మంగళవారం సమితి జిల్లా కార్యాలయంలో ఈ మేరకు సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , సమితి జిల్లా కార్యదర్శి స్పందన డిమాండ్ చేస్తూ మాట్లాడారు. పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో కిరణా షాపు నడుపుకుంటున్న లక్ష్మీను పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీకే చెందిన మాజీ సర్పంచ్ కాంపాటి లలిత సోదరుడు సంగపంగా నరసింహారావు ప్రలోభ పర్చి , శ్రీశైలంలో వివాహం సైతం చేసుకొని మోసం చేశాడని ఆరోపించారు. అప్పటికే వివాహమైన ఆమెకు కుమార్తె ఒక కుమారుడు ఉన్నారని , ఈ కారణంగా లక్ష్మి భర్త ప్రసాద్ లక్ష్మి ను వదిలి వేశాడని తెలిపారు. జరిగిన ఘటనలతో లక్ష్మి జీవితం చిన్న భిన్నం అయిపోయిందని , ఈ విషయంలో ఆమెకు న్యాయం చేకూర్చాలని డిమాండ్ చేశారు. వివాహం చేసుకోవడంతోపాటు అన్ని విధాలుగా ఆదుకుంటానని ఇల్లు కట్టిస్తానని తన రెండో భార్యగా ఏలుకుంటానని చెప్పి , ప్రలోభాపర్చి లొంగదీసుకున్న నరసింహారావు తో తన వివాహాన్ని చట్టబద్ధత కల్పించాలని కోరారు. లేనిపక్షంలో ఆమె భవిష్య జీవితం అంధకారం అవుతుందని , ఆమెతో పాటు ఆమె పిల్లల జీవితాలు కూడా దెబ్బ తింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంలో తగిన న్యాయం కల్పించాల్సిన బాధ్యత , బాధితు రాలిని ఆదుకోవాల్సిన నైతిక ధర్మం పెద్దలపై ఉందని పేర్కొన్నారు. బాధిత మహిళ ఆమె పిల్లల జీవితాలను , వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని , సత్వరమే తగిన న్యాయం చేకూర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై రఘునాధ పాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేసినట్లు ప్రకటించారు. బాధిత మహిళ లక్ష్మి మాట్లాడుతూ తనను ప్రలోభ పర్చి , వివాహం చేసుకున్న నరసింహారావు తనను భార్యగా స్వీకరించాలని , తనను పోషించాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో అతనిపై కేసు నమోదు చేసి , శిక్షించాలని కోరారు. .




## దళితులకిచ్చిన హామీలను అమలు చేయాలి

### పాలేరు నియోజక వర్గ సదస్సుకు జాన్ వెస్లీ రాక

ఖమ్మం, ఫిబ్రవరి 18 ( వాయిస్ టుడే) ఎన్నికల ముందు దళితులకిచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈ నెల 23న నాయుడుపేట చౌరస్తాలోని రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో జరిగే పాలేరు నియోజక వర్గ స్థాయి సదస్సుకు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ హాజరు కానున్నారని, ఈ సదస్సులో దళితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ఎన్నెస్పి క్యాంప్ లోని ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ అధ్యక్షతన పాలేరు నియోజక వర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మనోహర్ పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు గడుస్తున్న నేటికీ దళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు, కుల వివక్ష దాడులు కొనసాగుతూ సామాజిక అణచివేతలకు గురవుతున్నాయని వారు పేర్కొన్నారు. పాలకుల చిత్తశుద్ధి లేకపోవడంతో నేటికీ దళిత వాడల అభివృద్ధికి ఏ మాత్రం నోచుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రకటించిన ఇందిరమ్మ అభయహస్తం 12లక్షల రూపాయలను తక్షణమే ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, పించన్లు ఇవ్వాలని కోరుతూ జరిగే పాలేరు నియోజక వర్గ స్థాయి సదస్సుకు పెద్ద సంఖ్యలో దళితులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో పాలేరు డివిజన్ నాయకులు బండి రమేష్, కొమ్ము శ్రీనివాస్, మహేందర్, పగిడిపల్లి వెంకట్రావు, సోమపంగు రాము, పొట్టపింజర స్టాలిన్, ఆరెంపుల ఉప్పలయ్య, సారయ్య, వరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి పరీక్షలు



ఖమ్మం ఫిబ్రవరి 18 ( వాయిస్ టుడే): విద్యార్థులకు కంటి పరీక్షలు జరుపుతున్న ప్రత్యేక వైద్య శిభిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ బి కళావతి బాయి సందర్శించి కంటి పరీక్షల తీరును పరిశీలించి వైద్యులతో చర్చించారు. జిల్లాలో ఆర్ బి ఎస్ కె టీమ్ లో అప్తాలమిక్ ఆఫీసర్లు రెండు విడతలుగా అన్ని స్కూల్ లో విద్యార్థులకు స్క్రీనింగ్ చేసి దాదాపు 3500 మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించి వారికి కంటి వైద్యులచే స్క్రీనింగ్ జరిపి అవసరమైన వారికి కళ్ళజోళ్ళు పంపిణి చేస్తామని ఆమె చెప్పారు. ఆపరేషన్ అవసరం అనుకుంటే హైదరాబాద్ పంపి వారికి తగిన చికిత్సలు అందిస్తామని చెప్పారు. పిల్లలకు పగడబందీగా వైద్యులు కంటి పరీక్షలు జరిపి వారి కంటి సమస్యలను గుర్తించాలని, తద్వారా వారికి కంటి సమస్యలు చేసి వారి బంగారు భవిష్యత్ కు బాటలు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్మ్యూనైజషన్ అధికారి డాక్టర్ చందునాయక్, డెమో సాంబశివరెడ్డి, కంటి వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జూట మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

**జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు, టీచర్స్ కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి**

**బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి , మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి**

**మోదీ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి పని చేస్తుంది**

**బిజెపి పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



కరీంనగర్, ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే): అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి కోసం కాంగ్రెస్ జూట మాటలు చెప్పిందనీ, ఆచరణ సాధ్యం కానీ , అమలు చేయలేని హామీలు వాగ్దానాలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని , అందుకే కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని , బిజెపి పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కకొమురయ్యలకు మొదటి ప్రాధాన్యత వేసి గెలిపించాలని బిజెపి పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. బిజెపి తాజా మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక బిజెపి ముఖ్య నేతలు మరియు గ్రాడ్యుయేట్స్ తో ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహణ సమావేశం జరిగింది. అనంతరం కరీంనగర్ ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడారు. పట్టభద్రులను, ఉద్యోగ ఉపాధ్యాయులను మోసం చేసిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టభద్రుల, టీచర్స్ ల సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. ముఖ్యంగా నిరుద్యోగులకు కాంగ్రెస్ హామీ నిరుద్యోగ భృతి రూపాయలు 4000 నేటికీ ఇవ్వలేని పరిస్థితిలో ఉందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి14 నెలలు అవుతుందని, ఒక్కో నిరుద్యోగికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ.56000 బాకీ పడిందన్నారు. పట్టభద్రులకు ఎలాంటి ఉపాధి చూపెట్టకుండా, నిరుద్యోగ భృతి కూడా ఇవ్వని కాంగ్రెస్ సర్కార్ పట్ల పట్టభద్రులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు.నిరుద్యోగ పట్టభద్రులను మోసం చేసిన కాంగ్రెస్ కు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. విద్యార్థుల, ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కొట్లాడింది కేవలం బిజెపియే అన్నారు. అందుకే జరగబోయే ఎన్నికల్లో బిజెపి గ్రాడ్యుయేట్స్, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్యలను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రధానంగా టీచర్ ఏమ్మెల్సీ ఎన్నికల్లో రెండు పార్టీలు ముందే ఓటమి చెందాయనీ, ఆ రెండు పార్టీలకు అభ్యర్థి కరవయ్యారనీ ఎద్దేవా చేశారు. బిజెపి మోదీ ప్రభుత్వ పాలనలో పదేళ్ల లో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతుందనీఅంతర్జాతీయ స్థాయిలో భారత్ ఖ్యాతి పెరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందనీ, కేంద్రం ఇచ్చే నిధులు రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం , దేశాభివృద్ధి కోసం బిజెపి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఈ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, మాజీ మేయర్ సునీల్ రావు, డి శంకర్,మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారి రాజేంద్రప్రసాద్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకట్ రెడ్డి, కటకం లోకేష్, పాదం శివరాజ్, మాజీ కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్ పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి పీఠంపై ఉన్న శ్రద్ధ... తెలంగాణ ప్రజలపై లేదు



ఖమ్మం, ఫిబ్రవరి 18 వాయిస్ టుడే: ఆరు గ్యారెంటిల అమలుకై ఈనెల 20వ తారీకు నాడు సిపిఐ ఎంఎల్ న్యూడేమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమన్ని జయప్రదం చేయాలంటూ ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం,వేపకుంట్ల లో పోస్టర్ ఆవిష్కరణ మరియు ప్రచారం నిర్వహించడం జరిగింది.లిఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు షేక్ సుభహన్ పాల్గొని మాట్లాడుతూఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలను తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిందని,ఆ హామీలను నమ్మి తెలంగాణ ప్రజలు ఓట్లు వేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చరాని,కానీ తెలంగాణ ప్రజల పట్ల ఓడ నెక్కిన తర్వాత ఓడ మల్లయ్య ఓడ దిగిన తర్వాత బోడ మల్లయ్య అనే చందంగా రేవంత్ రెడ్డి పాలన ఉందని ఆయన అన్నారు.తెలంగాణ ప్రజలు అడగని హామీలను రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించిందని, అమలు కానటువంటి హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని, ప్రధానంగా ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఈనాడు ముఖ్యమంత్రి పీఠన్ని కాపాడుకోవటం పై ఉన్న శ్రద్ధ తెలంగాణ ప్రజలపై లేదన్నారు.కార్మికులు లేనిదే ఈ రాష్ట్రం ముందుకు నడవదని రేవంత్ రెడ్డి గారు మర్చిపోయినట్టున్నారని, ముఖ్యంగా ఆటో కార్మికులకు సంవత్సరానికి 12,000 రూపాయలు ఇస్తానని ఆటో కార్మికులను మోసం చేస్తున్నారని,ఇప్పటికైనా ఆటో కార్మికులను గుర్తించి 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని,అదేవిధంగా ఆటో కార్మికులకు మరియు హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డ్ ను ఏర్పాటు చేయాలని వారన్నారు,అందమైన మేడలు మిద్దెలు కట్టే భవన నిర్మాణ కార్మికులకు అడ్డాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని అదేవిధంగా సంక్షేమ బోర్డులో ఉన్నటువంటి క్లయములను పరిష్కరించి బెనిఫిట్స్ లను కూడా పెంచాలని వారన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి లక్షలాది కార్మికులను గుర్తించాలన్నారు, కౌలు రైతులతో సహా రైతులందరికీ 15 వేలు వ్యవసాయ కూలీలకు ఏటా 12000 ఇవ్వాలని,ఇందిరమ్మ ఇల్లులు ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇవ్వాలని,లేబర్ కోడ్స్, నూతన వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, ఆర్టీసీ సంస్థను ప్రైవేటుపరం చేసే ఆలోచనను విరమించుకోవాలని, అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ బేసిక్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని, కుట్ర కేసులన్నింటినీ ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ తదితర హామీలన్నీటిని అమలు చేయాలంటూ ఈనెల 20వ తారీకు నాడు హైదరాబాద్ మహానగరంలో సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మహా ప్రదర్శన మరియు బహిరంగ సభ ను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని వారన్నారు.

# చీమలపాడులో రైతులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ ఖాన్



ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి-18 ( వాయిస్ టుడే): ఆధునిక పద్ధతులను పాటించి లాభదాయకంగా వ్యవసాయ సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, సింగరేణి మండలం చీమలపాడు గ్రామంలో పర్యటించి రైతులతో వివిధ అంశాలపై మాట్లాడారు. చీమలపాడు గ్రామంలో వెంకటేశ్వర్లు రైతుకు చెందిన పామాయిల్ పంటను, శ్రీనివాసరావుకు చెందిన డ్రాగన్ ఫ్రూట్ పంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట, ఆయిల్ పామ్ సాగు, విద్యుత్, ఇతర సమస్యలపై పంట పొలం వద్ద చెట్టు నీడన క్రింద కూర్చొని జిల్లా కలెక్టర్ రైతులతో ముచ్చటించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, సాగునీటి వసతి ఎంత వరకు ఉంది, పంటల దిగుబడి, రైతులకు గిట్టుబాటు అవుతుందా వంటి పలు అంశాలను ఆరా తీసి పలు సూచనలు చేశారు. అటవీ ప్రాంతమైనందున విద్యుత్ కనెక్షన్లు పొలాలకు అధికంగా లేవని, సబ్సిడీతో పొలాల వద్ద మోటార్లకు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరాకు చర్యలు చేపడతామని అన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన ప్రతి రైతుకు సోలార్ ప్యానల్స్ దశల వారీగా ఏర్పాటు చేస్తామని అన్నారు.

ఆయిల్ పామ్ పంట సాగు వల్ల చాలా లాభాలు ఉంటాయని, అంతర్ పంటల ద్వారా మొదటి 3 సంవత్సరాలు ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ పంట దిగుబడి ప్రారంభమైన తర్వాత సంవత్సరానికి లక్షకు తగ్గకుండా రైతులు ఆదాయం సంపాదిస్తారని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంటకు కోతుల సమస్య ఉందని, సోలార్ ఫెన్సింగ్ వేయడం ద్వారా సమస్య పరిష్కారమయ్యే అవకాశాలు ఉంటాయని కలెక్టర్ రైతులకు సూచించారు. డ్రాగన్ ఫ్రూట్ పంట ఎక్కడ అమ్ముతున్నారో తెలుసుకున్న కలెక్టర్, రైతుల వద్ద నుంచి నేరుగా కొనుగోలు చేసేలా కార్యాచరణ చేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. మోర్, డి మార్ట్ వంటి షాపులతో మాట్లాడి పెద్దగా పంట పండే గ్రామాలకు నేరుగా వచ్చి కొనుగోలు చేసేలా చూడాలని అన్నారు. డ్రాగన్ ఫ్రూట్ పంట ఒకసారి వేస్తే 20 సంవత్సరాల వరకు పంట వస్తుందని, నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసేలా చేస్తే రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆ దిశగా మన కార్యాచరణ ఉండాలని కలెక్టర్ అన్నారు. ప్రజలకు కూడా డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు పంపిణీకి చర్యలు చేపట్టాలని అన్నారు. డ్రాగన్ పంటల వద్ద సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రైతు పొలాల సాయిల్ టెస్టింగ్ పకడ్బందీగా చేయాలని అన్నారు. వేసవి కాలంలో మట్టి పరీక్షలు చేయాలని, రాబోయే నెల నుంచి సామర్థ్యం ప్రకారం మట్టి నమూనా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. అటవీ రక్షణ చట్టాల కారణంగా విద్యుత్తు లైన్లు ఏర్పాటు కష్టతరం అవుతుందని అన్నారు. రైతులకు అవసరమైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు కార్యాచరణ ప్రారంభిస్తామని తెలిపారు. రైతుల పంటలు ఎండిపోకముందే ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తు పనులు వేగవంతంగా పూర్తి చేస్తామని అన్నారు. గ్రామంలో రోడ్డు సమస్య ఉందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకుని రాగా, అటవీ నిబంధనలకు లోబడి గ్రామాలలో అవసరమైన మట్టి రోడ్ల ఏర్పాటుకు ఉపాధి హామీ క్రింద చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.

అనర్హులకు ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లు అందితే వివరాలు అందిస్తే విచారించి చర్యలు చేపడతామని, అదే విధంగా అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేయడం జరుగుతుందని, మొన్న పెట్టిన జాబితా తొలి జాబితా మాత్రమేనని ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు.

ఉపాధి హామీ క్రింద రైతులకు నీటిగుంటలు ఏర్పాటుకు అవకాశం ఉందని, అవసరం, ఆసక్తి గల రైతులు ముందుకు వస్తే వారి పొలాలలో ఉపాధి హామీ నిధులు వినియోగించి నీటి గుంటలు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ అన్నారు. గ్రామ సభలలో తీర్మానం చేస్తే పనులు ప్రారంభమవుతాయని అన్నారు. చెరువు నీళ్లు వినియోగించేలా చెక్ డ్యాం నిర్మాణ అవకాశాలు పరిశీలిస్తామని అన్నారు. సన్న రకం వడ్లకు సంబంధించి బోనస్ నివేదికలు ప్రభుత్వానికి అందాయని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. రైతు రుణమాఫీ సాంకేతిక సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులందరికీ అందేలా చర్యలు చేపడతామని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, సింగరేణి మండల తహసిల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్, విద్యుత్ శాఖ ఏడి ఆనంద్, ఉద్యానవన శాఖ అధికారి వేణు, పంచాయతీ సెక్రటరీ కె. రామకృష్ణ, ఆర్ ఐ, ఏ.పి ఓ., సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి భజన చేయక పోతే బండికి పూట గడవదు

## వెన్నుపోటు, కుట్రలు, కుతంత్రాలకు కేరాఫ్ బిజెపి



కరీంనగర్, ఫిబ్రవరి 18( వాయిస్ టుడే): కూట్లో రాయి తీయనోడు ఏట్లో రాయితీసినట్టుగా కేంద్రమంత్రి బండి సంజయ్ తీరు ఉందని, ఓటేసిన కరీంనగర్ ప్రజలకు ఏమి చేయని బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీని ఏమొహం పెట్టుకొని విమర్శిస్తాడని, నిత్యం వార్తల్లో నిలవడం కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్, ప్రతిరోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని తిట్టడం, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడం, మంత్రులపై ఆరోపణలు చేయడం, ఎమ్మెల్యేలను టార్గెట్ చేయకుంటే రోజు పూట గడవని పరిస్థితిగా మారిపోయిందని కూడా చైర్మన్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. నగరంలోని సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో బండి సంజయ్ వందలాది మందిని బ్లాక్మెయిల్ చేసి ఎమ్మెల్యే టికెట్లు ఇప్పిస్తానని జబర్దస్తీ గా కొందరిని టార్గెట్ చేసి డబ్బులు దండుకోవడం వల్లనే బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఊడిపోయిందని బిజెపి పార్టీలో జరిగిన ప్రచారం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వెన్నుపోటు కుట్రలకు కుతంత్రాలకు కేరాఫ్ అడ్రస్ బిజెపి పార్టీ అని నాడు బ్రిటిష్ వారి అడుగులకు మడుగుల వొత్తే పాలసీని అనుసరిస్తూ దేశంలో కులాల పేరుతో మతాల పేరుతో ప్రజల మధ్య వైశామ్యాలను రగిలించి విభజన రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపిని రాష్ట్ర ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు 8 మంది బిజెపి ఎమ్మెల్యేలు ఉండగా వారిలో ఏ ఒక్కరికి ఒకరిపై ఒకరికి భరోసా లేదని వారి మధ్య సఖ్యత కోల్పోయినట్టు కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. కేవలం ఉనికి కోసమే బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వంపై గోబెల్స్ విషయ ప్రచారానికి తెగబడుతున్నాడని దుయ్యబెట్టారు. నైతికతలేని వ్యక్తి కాంగ్రెస్ పార్టీ ఎంపీలను ఎమ్మెల్యేలను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశంలోని అసమర్ధ ఎంపీలలో బండి సంజయ్ అగ్రస్థానంలో నిలబడి రికార్డు సృష్టించబోతున్నాడని ఎద్దేవా చేశారు.నాడు కెసిఆర్ తెలంగాణను అప్పులపాలు చేస్తే నేడు రాష్ట్రంపై నరేంద్ర మోడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు రావాల్సిన నిధులను ఇవ్వకుండా ఏ ముఖం పెట్టుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఓట్లు అడుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి దేశంలో లక్షలాది మంది ఉద్యోగాలను తొలగించి నేడు పట్టభద్రులను ఓట్లు అడగడం బిజెపి పార్టీకి తగదన్నారు కేవలం ముస్లిం మైనారిటీల మీద ఏదో ఒకటి మాట్లాడి శాంతి సామరస్యాలతో ఉన్నటువంటి తెలంగాణలో మత వైశాల్యాలను రగిలించి ప్రజల మధ్య చిచ్చు పెట్టి తన రాజకీయ పబ్బం గడుపుకోవాలని బండి సంజయ్ నిత్యం వార్తల్లో ఉండేందుకు అనవసరమైన వ్యాఖ్యలకు తెర లేపుతున్నాడని ఆరోపించారు. ముస్లిం మైనారిటీల మీద విమర్శలు మాని మెజార్టీగా నిన్ను గెలిపించిన సమాజానికి నువ్వు ఏ విధమైనటువంటి న్యాయం చేశావు చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు నీ పార్లమెంటరీ ఆఫీసులో దొంగ దీక్ష చేసి ప్రజలకు ఎటువంటి ఆటంకం లేకపోయినా దీక్ష మొదలుపెట్టిన 8 గంటలకే ఆకాశం ఊడి పడ్డట్లు గ్యాస్ కట్టర్లతో హంగామా చేయించుకున్న అంశం పరిశీలిస్తే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు నీకున్న మ్యాచ్ ఫిక్సింగ్ బయటపడింది అన్నారు సర్వే సంస్థలు స్పష్టంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలవబోతున్నాడని చెబుతున్నాయని ఈ అంశాన్ని పసిగట్టిన బండి సంజయ్ తన తొండి ప్రయత్నాలతో కాంగ్రెస్ పార్టీపై ముస్లిం మైనార్టీలపై అనవసరమైన విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని విమర్శించారు. రాబోయే 20 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండి పరిపాలిస్తుందన్నారు. ఈ సమావేశం లో తాజుద్దీన్, శ్రవణ్ నాయక్,కుర్ర పోచయ్య,జి డి రమేష్, దన్న సింగ్,అర్ష మల్లేశం, భూమా గౌడ్, గంట శ్రీనివాస్,దండి రవి, అస్తపురం రమేష్,నగేష్ ముదిరాజ్,మసుమ్ ఖాన్, మెరాజ్,సిరాజ్,ఖలీల్, బషీర్,రాజకుమార్,సుదర్శన్,ఊరడి లత, ముల్కల కవిత,అస్తపురం తిరుమల, షబానా మహమ్మద్, మంజుల పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### - కమిషనర్‌కి వినతిపత్రం అందజేత

హుజురాబాద్ ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే): మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కరీంనగర్ జిల్లా హుజరాబాద్ కమిషనర్ సమ్మయ్యకు కార్మిక నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతినెల కార్మికులకు 5వ తేదీ లోపు జీతాలు వేయాలని, విలీన గ్రామాల ఆరు నెలల 18 రోజుల జీతాలు ఇవ్వాలని కోరారు. గత సంవత్సరం మే నెలలో ముఖ్యమంత్రి కార్మికులకు వెయ్యి రూపాయల వేతనం పెంచినవి ఏరియార్ రూపంలో కార్మికులకు అందజేయాలన్నారు. మున్సిపల్ డ్రైవర్లకు కార్మికుల వేతనం ఇస్తున్నారని డ్రైవర్ల వేతనం ఇవ్వాలని కమిషనర్ను కోరారు. ఈపీఎఫ్ ఈఎస్ఐ క్లియర్ చేయాలన్నారు. బట్టలు, సబ్బులు, బెల్లం, చెప్పులు, కొబ్బరి నూనె తదితర వస్తువులు ఇవ్వాలని, అర్హులైన కార్మికులకు పర్మెంటు చేయాలని, మరణించిన కార్మికులకు ఈపీఎఫ్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 4న కార్మికుల సమస్యలపై మున్సిపల్ కార్యాలయంలో ధర్నా నిర్వహిస్తామని, ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎండి అజ్జు, సరోజన, కుమార్, రాజేశ్వరి, సులోచన, సతీష్, మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీలోకి భారీ చేరికలు

### కార్పొరేషన్ ఎన్నికలే టార్గెట్ - నున్నా, శ్రీకాంత్, విక్రమ్



ఖమ్మం, ఫిబ్రవరి 18 ( వాయిస్ టుడే ) : రానున్న ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికలే లక్ష్యంగా ప్రజ సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు చేసి రాబోయే నగర కార్పొరేషన్ ఎన్నికల్లో అధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తామని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ప్రకటించారు. మంగళవారం ముస్తఫా నగర్ సెంటర్ లో జరిగిన సభలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా పార్టీలో భారీ సంఖ్యలో చేరిన యూత్ సభ్యులకు మెడలో ఎర్ర జెండా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఖమ్మం నగరంలో భూ ఆక్రమణలు, భూకబ్జాలు, అభివృద్ధి పేరుతో నాసిరకం పనులు , సామాన్య పౌరులపై దాడులు లాంటివి సంఘటనలు జరిగినప్పుడు కేవలం సిపిఎం పార్టీ నాయకులే మాత్రమే వాటికీ వ్యతిరేకంగా పోరాటాలు చేసి అక్రమ కేసులు ఎదుర్కొన్నారు అని స్పష్టం చేశారు . గత ఖమ్మం మున్సిపల్ నాటి కాలంలో చిర్రవూరి లక్ష్మీనర్సయ్య మరియు సమీనా అఫ్రోజ్ మున్సిపల్ ఛైర్మన్ లుగా పనిచేసి నీతిగా, నిజాయితీగా పరిపాలన అందించారు అని తెలిపారు. ఖమ్మం నగరం అభివృద్ధి కోసం ఆనాడు కాలంలోనే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధికి కృషి చేశారు అని పేర్కొన్నారు. తర్వాత కాలంలో అధికారంలోకి వచ్చిన పార్టీలు అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజలపై భారాలు వేశారని విమర్శించారు. నగరంలో ప్రజా సమస్యలపై నికరంగా, నిజాయితీగా గత కొన్ని సంవత్సరాలుగా రోజు వారి ఆందోళన చేసి పలు సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసిన పార్టీ పార్టీ మాత్రమే చేసింది అని వారు స్పష్టం చేశారు . రానున్న కాలంలో కూడా నగరంలో సమస్యలు పరిష్కారం కావాలంటే రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఎం పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలుపించుకోవాల్సిన అవసరం ఉంది అని తెలిపారు . నగరంలో జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని తెలిపారు. ప్రజల కోసం, ప్రజలే మధ్యే వుంటూ పోరాటాలు చేసే అభ్యర్థులకు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. నగరంలో అనేక ప్రజా సమస్యలు వున్నాయని వాటిని పరిష్కారం చేయడంలో అధికారులు విఫలం అయ్యారు అని విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే వారికి మాత్రమే ఓటువేసి గెలిపించాలని వారు కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి

**ఎన్నికల్లో కష్టపడ్డ వారికి మంచి గుర్తింపు ఉంటుంది.**

**42 నియోజకవర్గ లో కంటే హుజురాబాద్ నుండి మెజారిటీ దిశగా పనిచేయాలి.**

**- నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.**

**- ప్రభుత్వ రంగ సంస్థల స్థాపనకు కాంగ్రెస్ కృషి చేస్తే,వాటిని బీజేపీ నిర్వీర్యం చేస్తుంది.**

**- నియోజకవర్గంలోని అన్ని పట్టణ,మండల కేంద్రాల్లో విస్తృత స్థాయి సమావేశాలు.**

**- సుడిగాలి పర్యటనతో కాంగ్రెస్ కార్యకర్తలను ఉత్తేజపరిచిన వోడితల ప్రణవ్**

**- ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యహాలపై కార్యకర్తలకు దిశా-నిర్దేశం**



హుజురాబాద్ ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే ): రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక ఇల్లందకుంట, కమలాపూర్, మండలాల్లో, రెండు మున్సిపాలిటీ పట్టణాల్లో సమీక్ష సమావేశాలు నిర్వహించారు. హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కాంగ్రెస్ కార్యకర్తలకు దిశా-నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడచిన సంవత్సర కాలంలో ప్రభుత్వం నిరుద్యోగులకు 55 వేల పైచిలుకు ఉద్యోగాలు అందజేసిందని,42 నియోజకవర్గాల కంటే ఈ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ ఇచ్చి హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దీన్ని ఓటర్ల ఇంటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.ఇతర అభ్యర్థులకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి చాలా తేడా ఉందని విద్యాసంస్థల పేరునే తన ఇంటిపేరుగా మార్చుకొని,పట్టభద్రుల సమస్యలపై శాసనమండలిలో చర్చిస్తారని, వాటి పరిష్కారం కృషి చేస్తారని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు పట్టభద్రులను ఇబ్బందులకు గురి చేసిందనీ, సమయానికి జీతాలు ఇవ్వక వారి జీవితాలతో అడుకుందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖే జీతాలు అందజేస్తున్నామని తెలిపారు.బీజేపి పార్టీ ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తుందని,దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ప్రభుత్వ రంగంతో పాటు,ప్రయివేటు రంగంలో కూడా ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వం చిత్తశుద్ధి ఉందని దీనికి సూచికగా ఇటీవలి దావోస్ పర్యటన చేసిన సీఎం రేవంత్ రెడ్డి,ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు భారీగా పెట్టుబడులు తీసుకురావడమే నిదర్శనమని అన్నారు.రాబోయే మూడు,నాలుగు నెలల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రకటన చేస్తామని తెలిపారు.



## 2.ఎ ఇంక్ లైన్ మోరీ. మోక్షం ఎప్పుడో.?

పెద్దపల్లి జిల్లా: జనవరి. 18 (వాయిస్ టుడే) గోదావరిఖని: సింగరేణి.టూ ఇంక్లైన్ మోరి ద్వారా డ్యూటీకి వెళ్లే సింగరేణి కార్మికులకు వర్షకాలం డ్యూటీ కి వెళ్లాలంటే, ఇబ్బంది ఎదుర్కోవాల్సి వచ్చేది దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈరోజు జిల్లా అదనపు కలెక్టర్ అరుణశ్రీ పరిశీలించి త్వరగా మురుగు నీరు నిలువ 2 ఎ ఇంక్ లైన్ మోరీలిచిపోకుండా శిధిలమైన నాలాలను పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశించారు. మంగళవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 10, 38, 39 డివిజన్ లలో పర్యటించి ఉపరితల కాలువలను పరిశీలించారు. 2 ఎ ఇంక్ లైన్ మోరీ వద్ద శిధిలమైన నాలా కారణంగా మురుగు నీరు నిలిచిపోయిన నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పునర్నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షా కాలంలో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురి కాకుండా వరద నీటి కాలువల నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. 39 వ డివిజన్ లోని ఎన్ టి పి సి డంపింగ్ యార్డ్ ను పరిశీలించి చెత్త పేరుకుపోకుండా కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్దంగా చెత్తను తగలబెట్టరాదని అన్నారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఎస్ ఇ శివానంద్ ,డి ఇ ఇ జమీల్ పాల్గొన్నారు.



## బీసీల పోరాటాన్ని గ్రామ గ్రామాన బలోపేతం చేస్తాం

**మార్చి 6 నుంచి బీసీల పల్లె బాట**

**బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్.**

కరీంనగర్, ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే): బీసీల పోరాటాన్ని తెలంగాణలోని పల్లెలో విస్తృత పరుస్తామని దానికోసం కార్యాచరణలు బాగా ముందుకు సాగుతున్నామని బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విజయ్ కుమార్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు, గ్రామ గ్రామాన బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై బీసీల హక్కుల కోసం పోరాటం చేయనున్నట్లు తెలిపారు బీసీల జాగృతి కోసం మార్చ్ 6 నుంచి గ్రామ గ్రామాన పల్లెబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గ్రామ గ్రామాన బీసీ కులాల నాయకులు,బీసీలు, అంబేద్కర్ వాదులు, మేధావులు,ఉద్యమకారులు, ప్రగతిశీల వాదులు విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మలి విడుత కుల గణన ప్రక్రియ ఫిబ్రవరి 16నుంచి 28 వరకు జరుగుతుందని, అందులో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వివరాలు అందించాలని, కుల గణన విజయవంతం చేయాలని కోరారు. బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా చిట్కూరి శ్రీనివాస్,అసెంబ్లీ అధ్యక్షులుగా జంగ కొమురయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంపత్ కుమార్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్,జిల్లా కన్వీనర్ చిలకమర్రి శ్రీనివాస్, బీసీ ఆజాది స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ పంజాల రేవంత్ గౌడ్, నాయకులు రాజు,గోనే రాములు, కొండవేని ప్రవీణ్ పాల్గొన్నారు.



## చిత్రపటాల రూపంలో గ్రామ అభివృద్ధి సమస్యలపై.. వ్యవసాయ కళాశాల విద్యార్థుల గ్రామ భాగస్వామ్య పరిశీలన

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఫిబ్రవరి 18 : తడగొండ గ్రామంలో సిరిసిల్ల ప్రభుత్వ వ్యవసాయ కళాశాల, విద్యార్థులు ఎండి పర్వీన్, రంగు వర్ష, ఎండి సల్మాని, మాలోతు తేజస్విని, నవ్య శ్రీ ఆధ్వర్యంలో గ్రామీణ భాగస్వామ్య పరిశీలన అంచన వేశారు. పరిశీలనలో భాగంగ గ్రామంలో తిరిగి వివిధ వనరులను, సమస్యలను, అభివృద్ధి పనులను గమనించి మంగళవారం గ్రామ పంచాయితి ఆవరణలో చిత్రపటాల రూపంలో అభివృద్ధి పనులు, గ్రామంలో కల వనరులు, సమస్యలు గ్రామ రైతులకు వివరించారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు, గ్రామ తాజమాజీ సర్పంచ్ చిందం రమేష్, తాజా మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్, కావు సంఘం అధ్యక్షులు బుర్ర రాజు, రెడ్డి సంఘం అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ గుడి శ్రీనివాస్ రెడ్డి, మాజి వార్డు సభ్యులు మిల్కుల శ్రీనివాస్, అభ్యుదయ రైతులు అమిదాల లక్ష్మరెడ్డి, ముదాం కమలాకర్, అమిదాల రాజి రెడ్డి, చేపూరి మహేష్, శిలం శ్రీనివాస్ రెడ్డి, గోగురి చెంద్రారెడ్డి, తడగొండ రాజేష్, గుడి లక్ష్మారెడ్డి, సారబుడ్ల నరసింహారెడ్డి, మిరియాల సాకేత్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపు కోసం కాంగ్రెస్ నాయకుల ప్రచారం

వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 18: చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.బోయినపల్లి మండల కేంద్రంలో పట్టభద్రుల వద్దకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు ఉట్కూరి నరేందర్ రెడ్డి కి వేసి గెలిపించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,బోయినపల్లి తాజా మాజీ ఎంపీటీసీ సంబ లక్ష్మి రాజ్యం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు నాగుల వంశీ గౌడ్,నజీర్, రాజశేఖర్, మహిపాల్ రెడ్డి, ఎండీ రఫీ, మండల నరేష్, మహేందర్, బోయిని పర్శరాములు, సుధాకర్ రెడ్డి, రాంచందర్ రెడ్డి, బోయిని మల్లేశం , సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్‌ను గెలిపించుకుందాం

### నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 18 : నర్సంపేట బి సి సంక్షేమ సంఘం పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ గెలిపే లక్ష్యంగా పట్టణం లోని విజ్ డమ్ హై స్కూల్ లో నిర్వహించిన కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ హాజరై కరపత్రాలను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 27న జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి (ఎమ్మెల్సీ) అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ గెలుపు కోసం బీసీ సంఘాలు, ఉపాధ్యాయులు, ఉద్యమకారులు, సామాజిక సంఘాలతో పాటు నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీసీ సంక్షేమ సంఘం మండల, గ్రామ నాయకులు మీ గ్రామాలలో ఉన్న ఉపాధ్యాయులను కలిసి బీసీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ విజయం కోసం కృషి చేయాలని డ్యాగల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి మరియు చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, మారపాక రమేష్ లతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## విద్యార్థుల నృత్య ప్రదర్శన అదుర్స్

వాయిస్ టుడే తొర్రూరు ఫిబ్రవరి 18 : సాంప్రదాయ నృత్య ప్రదర్శనల్లో తొర్రూరు కు చెందిన మువ్వా డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీ చిన్నారులు ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, పాండవ కృష్ణ నృత్యాలయ సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్రభారతి లో తాండవ కృష్ణ 15 వసంతాల నాట్య ఉత్సవం పేరిట సాంస్కృతిక నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాల్లో తొర్రూరు మువ్వ డ్యాన్స్ అకాడమీ కి చెందిన విద్యార్థులు అద్భుత నృత్య ప్రదర్శన తో ఆకట్టుకున్నారు.

కళాభిమానుల నడుమ ప్రదర్శించిన కూచిపూడి, సాంప్రదాయ నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకుంది. విద్యార్థుల నృత్య ప్రదర్శనను తిలకించిన నిర్వాహకులు విద్యార్థుల ప్రత్యేకంగా అభినందించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే భుక్యా మురళి నాయక్ , రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ లు విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నేటితరం విద్యార్థులు సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు నేర్చుకోవడం అవసరమని, భారతీయ సంస్కృతిలో సాంప్రదాయ నృత్య ప్రదర్శనలకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శకులు గట్టు నవీన్, మల్లిక్, నిర్మాత గణపతి రెడ్డి, కళాకారులు సాదుల మనోజ్, వెంకీ, జీవన్, కాదు ల వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రానికి వన్నె తెచ్చిన మహబూబాబాద్ పోలీస్ అంజయ్య

### అల్ ఇండియా లో సిల్వర్ మెడల్ పొందిన అంజయ్య ను అభినందించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్

మహబూబాబాద్ : రెండు నెలల పాటు ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో SP రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ గారి ఆధ్వర్యంలో ఈనెల ఫిబ్రవరి 10నుండి15 తారీఖున ఝూర?ండ్ రాష్ట్రం రాంచీ లో జరిగిన 68 వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో ఆంటీ సబటేజ్ చెక్ రూమ్ సర్చ్ విభాగం VVIP,VIP నివాసం ఉండే రూంను ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చూసుకునే విధానంలో తెలంగాణ తరుపున పాల్గొన్న అంజయ్యకు సిల్వర్ మెడల్ ఝూర?ండ్ ఐజి ఎస్.కే సిహ్నా చేతులమీదుగా అందుకున్నారు. ఇందుకు మహబూబాబాద్ జిల్లా తరుపున జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రాంనాద్ కేకన్, రిజర్వు DSP శ్రీనివాస్ మరియు విజయ్ ప్రతాప్,అడ్మిన్ రిజర్వు ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్ బాంబు స్క్వాడ్ సిబ్బంది ఆంజయ్యకు అభినందనలు తెలియజేశారు.

## జైల శాఖ ఆధ్వర్యంలో నూతన పెట్రోల్ బంక్ ప్రారంభం..

### ప్రారంభించిన జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 18 : ఖిలా వరంగల్ మండల్ మామునూరు ఆవరణలో జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థాపించిన నూతన పెట్రోల్ బంకు ను తెలంగాణ జైలు శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రా ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పెట్రోల్ బంకులు నాణ్యమైన పెట్రోలు మరియు డీజిల్ అందిస్తున్నారని, అలాగే అట్టి బంకులలో విడుదలైన ఖైదీలకు ఉపాధి కల్పిస్తూ వారిలో సత్ప్రవర్తన తీసుకువస్తూ వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ జైళ్ళ శాఖ అండగా నిలుస్తుందని, లాభాపేక్ష లేకుండా పెట్రోల్ బంకులను నిర్వహించడం శాఖ యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకులో విడుదలైన ఎనిమిది మంది ఖైదీలకు ఉపాధి కల్పించామని తెలిపారు.




ఈ కార్యక్రమంలో వరంగల్ రేంజ్ డీఐజీ యం.సంపత్, జిల్లా కలెక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝ, జైలు సూపర్డెంట్ పూర్ణచందర్, వరంగల్ పర్యవేక్షణ అధికారి టీ కళాసాగర్, అడిషనల్ కమాండెంట్ ఫోర్త్ బెటాలియన్ బిశ్వరూఫ్ రాయ్ తదితరులు పాల్గొన్నారు

# త్రాగు, సాగునీటి, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్ శాంతి కుమారి



ఖమ్మం, ఫిబ్రవరి -18 ( వాయిస్ టుడే ): ఖమ్మం జిల్లాలో అమలు చేస్తున్న ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్స్‌లో భోజన నాణ్యత తనిఖీ, పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు, వాటర్ ఫిల్టర్ ల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ప్రశంసించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా త్రాగు, సాగునీటి, విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రేషన్ కార్డు దరఖాస్తుల ధృవీకరణ, తదితర అంశాలపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. త్రాగునీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధృవీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.

విద్యుత్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. పీక్ డిమాండ్ వచ్చినా సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడా ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ అన్నారు. సబ్ స్టేషన్ ల వారీగా అదనపు విద్యుత్ పంపిణీకి తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తి చేయాలని సీఎస్ అన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్. కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు.

మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగునీటి పథకం, ఇతర త్రాగునీటి పథకాలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి.ఎస్. అన్నారు. రైతు భరోసాపై మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలు చేయడం జరుగుతున్నదని, ప్రజాపాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమిగా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, వాటిని సరిచేసే అవకాశం పోర్టల్ లో అందించామని అన్నారు. రైతు భరోసాపై ఫిర్యాదులను పరిష్కరించేందుకు మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు.

అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు. సాగునీటి సరఫరాపై సీఎస్ మాట్లాడుతూ, చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగునీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగునీరు అందే జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాల పాటు అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని అందించి పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు.

వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాపై సిఎస్ సమీక్షిస్తూ, మిషన్ భగీరథ ద్వారా రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా పథకాలు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ సమీక్షిస్తూ, ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలన చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు.

ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలలో కొత్త కార్డులను జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డుల స్క్రూటినీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలల్లో, సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాలపై నివేదిక అందించాలని సి.ఎస్. తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలో ఆవాసాలకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. ఖమ్మం నగరంలో వరదల కారణంగా దెబ్బతిన్న పనులను సైతం పూర్తి చేసామని అన్నారు. ఖమ్మం జిల్లాకు త్రాగునీటి ఇబ్బందులు లేవని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి బుధవారం జిల్లా అధికారులచే ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలను తనిఖీ చేయడం ద్వారా ఆహార నాణ్యత మెరుగైందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో పిల్లలకు అందించే బియ్యం, కూరగాయలు నాణ్యత రెగ్యులర్ గా మానిటర్ చేయడం ద్వారా విద్యార్థులకు మంచి భోజనం అందుతుందని అన్నారు. 50 పాఠశాలల్లో కిచెన్ గార్డెన్లను ఏర్పాటు చేసి కూరగాయలను పెంచుతున్నామని, ప్రతి తరగతి విద్యార్థులకు కొన్ని మొక్కల పెంపకం బాధ్యత అప్పగించడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని అన్నారు. వాటర్ ఫిల్టర్స్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల కోసం, కార్యకర్తల కోసం ప్రజాక్షేత్రంలో ఉంటున్న దాస్యం

### క్రీడల్లోనే కాదు రాజకీయాల్లోనూ స్పూర్తి ఉండాలి

### విజేతలకు బహుమతులు అందజేసిన మాజీమంత్రి కేటీఆర్

హనుమకొండ, వాయిస్ టుడే: పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం దాస్యం వినయ్ భాస్కర్ పనిచేస్తున్నారని..అధికారం లేకున్నా ప్రజల కోసం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు నిరంతరం ప్రజాక్షేత్రంలో ఉంటున్నారని.. రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం, ముఖ్యంగా యువకుల పట్టుదలతో కేసీఆర్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ తెలియజేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీఆర్ఎస్‌దే విజయం అని... కేసీఆర్ మన ముఖ్యమంత్రి అని అన్నారు. గెలుపు ఓటములకి అతీతమైన స్పూర్తి కేవలం క్రీడల్లోనే కాదు రాజకీయాల్లోనూ ఉండాలని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేసీఆర్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌తో పాటు ఇతర పోటీల్లో విజయం సాధించిన విజేతలకు మంగళవారం హైదరాబాద్ లో కేటీఆర్, వినయ్ భాస్కర్ లు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రతీఏటా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కెసిఆర్ క్రికెట్ ఛాంపియన్‌షిప్‌తో పాటు వాలీబాల్, కోకో క్రీడల పోటీలను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. క్రీడాకారుల కోసం పోటీలు నిర్వహిస్తున్న దాస్యం వినయ్ భాస్కర్‌కు ఈ సందర్భంగా కేటీఆర్ అభినందనలు తెలిపారు. కాగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన కేసీఆర్ క్రికెట్ కప్ 2025 విన్నర్‌గా 54వ డివిజన్ నిలువగా, రన్నరప్‌గా 49వ డివిజన్ నిలిచింది.

## సిక్కిం నోటా... తెలంగాణ ఘనత

### సిక్కిం కేబినెట్ సెక్రటరీ తో భేటీ అయిన మాజీ ఎంపీ



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: సిక్కింలో పర్యటనలో ఉన్న కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఆ రాష్ట్ర కేబినెట్ సెక్రటరీ భూషణ్ పాఠక్‌తో మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ సిక్కింలో జరుగుతున్న అభివృద్ధి గురించి ఆరా తీయగా జీఎస్‌డీపీ, పర్ క్యాపిటా ఇన్‌కమ్‌తో పాటు వ్యవసాయంలో పసుపు, అల్లం, యాలాకులు, గోధుమలు, పండ్లతోటలే కారణమని భూషణ్ పాఠక్ వివరించారు. రాష్ట్రంలో, ముఖ్యంగా గ్యాంగ్‌టక్ నగరం చాలా శుభ్రంగా ఉంది. దీనికి గల కారణాలను వినోద్ కుమార్ తెలుసుకోగా అందులో పట్టణ ప్రజల పాత్ర గొప్పదని ఆయన కితాబిచ్చారు. అంతేకాకుండా పారిశుద్ధ్య సిబ్బంది పనితీరు, అధికారుల బాధ్యత కూడా దానికి తోడయ్యాయని వివరించారు. రోడ్ల మీద చెత్త వేస్తే, ప్రజలు ఇబ్బందులు పడతారని.. ఒకవేళ వేస్తే తమ ప్రభుత్వం రూ.5 వేల జరిమానా వేస్తుందని తెలిపారు. ఇదిలా ఉంటే రాష్ట్ర ఆవిర్భావ అనంతరం పదేండ్లలో జరిగిన తెలంగాణ రాష్ట్రాభివృద్ధిని కూడా వినోద్‌కుమార్ భూషణ్ పాఠక్‌కు వివరించారు. గోదావరి, కృష్ణా నదులపై నిర్మించిన ప్రాజెక్టుల గత పదియేండ్లు అభివృద్ధిని కొనియాడారు. ప్రస్తావనను భూషణ్ పాఠక్ తీసుకురాగా, వాటిని పూర్తిచేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని వివరించారు. సిక్కింలో ఉన్న ఫార్మాస్యూటికల్ కంపెనీలు దేశంలోని 50 శాతం మందికి మందులు ఉత్పత్తి చేస్తుందని, టూరిజం వల్ల తమ రాష్ట్రానికి ఆదాయం ఎక్కువ వస్తుందని భూషణ్ పాఠక్ తెలిపారు.



## మున్నూరు కాపు ముద్దుబిడ్డ బజ్జూరి వర్ధంతి

సూర్యాపేట, ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే ప్రతినిధి ) సూర్యాపేట జిల్లా , మఠం పల్లి,మండలం మట్టపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మున్నూరు కాపు అన్నదాన సత్రం ఫౌండర్ బజ్జూరి వెంకటరమ నరసయ్య, వర్ధంతి శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు సత్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో హ డ హాక్ కమిటీ కన్వీనర్ తోట వెంకయ్య నాయుడు, మున్నూరు కాపు సంఘం నాయకులు పాలేటి రామారావు, రామ్ శెట్టి విజయ మాధవి, బజ్జూరి విజయ ,రామ్ శెట్టి అప్పారావు, మాజీ సర్పంచ్ వెంకటరమణ, శ్రీను తదితరులు పాల్గొని ,వెంకటరామ నరసయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఖమ్మం మార్కెట్‌లో సిపిఎం, ఏఐకేఎస్, తెలంగాణ రైతుసంఘం మహాధర్నా




ఖమ్మం, ఫిబ్రవరి 18 ( వాయిస్ టుడే ): ఖమ్మం మిర్చి ధరలపై సీపీఐ(ఎం) కన్నెర్ర చేసింది. క్వింటాల్ మిర్చికి రూ.25వేల మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం, ఏఐకేఎస్, తెలంగాణ రైతుసంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌లో మహాధర్నా నిర్వహించింది. ఎర్రజెండాలు చేతపట్టి పెద్ద ఎత్తున రైతులు ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దీనిలో భాగంగా తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు మాట్లాడుతూ క్వింటాల్ మిర్చికి రూ.25వేల మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిర్చిని వ్యాపార పంటగా కాకుండా ఆహారపంటగా గుర్తించాలని, ఖమ్మంలో మిర్చిలి బోర్డు ఏర్పాటు చేసి ధరల స్థిరీకరణకు చర్యలు చేపట్టాలని కోరారు. మార్క్‌ఫెడ్, నాఫెడ్‌ల ద్వారా రూ.25వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. 2023లో ఇదే మార్కెట్లో క్వింటా మిర్చి రూ.25,500 పలుకగా ఇప్పుడు కేవలం రూ.11 వేల నుంచి 13వేలకే కొనుగోలు చేస్తుండటంపై మండిపడ్డారు. రాష్ట్రంలో సుమారు ఐదు లక్షల ఎకరాల్లో మిర్చి సాగైందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1.25 లక్షల ఎకరాల్లో సాగు చేశారని, రాష్ట్రంలో ఈ ఏడాది 447 మంది రైతులు చనిపోయారని, జిల్లాలో మిర్చి కారణంగా నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఇంతమంది రైతులు చనిపోతున్నా మిర్చి ధరలపై రాష్ట్రప్రభుత్వం కేంద్రంతో ఎందుకు మాట్లాడట్లేదని ప్రశ్నించారు. ప్రధాని మోడీకి వ్యవసాయ రంగం గురించి పట్టదని, రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు, ఖమ్మం జిల్లాలో ముగ్గురు రాష్ట్రమంత్రులు ఉండి ఏమి ఉపయోగం అని ప్రశ్నించారు.

**ధరల స్థిరీకరణకు ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి...**

వ్యాపార పంటగా చూస్తున్న మిర్చిని ఆహార పంటల జాబితాలో చేర్చాలని పోతినేని డిమాండ్ చేశారు. కారం లేకుండా కూర తినే పరిస్థితి ఉందా? అని ప్రశ్నించారు. అటు గుంటూరు ఇటు వరంగల్ మిర్చి మార్కెట్లకు మధ్యలో ఉన్న అతి పెద్ద మార్కెట్ ఖమ్మంలో ధరల స్థిరీకరణ కోసం మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో వామపక్షాల భాగస్వామ్యంతో పనిచేసిన యూపీఏ ప్రభుత్వం మిర్చికి 10% కంటే ధర తగ్గినప్పుడు గిట్టుబాటు ధర కోసం చర్యలు చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అమెరికా పర్యటనలో రూ.500 కోట్ల డాలర్ల ఆయుధ హెలికాప్టర్ల కొనుగోళ్లపై ఆ దేశాధ్యక్షుడు ట్రంప్‌తో ఒప్పందం చేసుకున్న మోడీ...అమెరికా, చైనా, థాయ్‌లాండ్ తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతి అయ్యే తేజా, ఆర్మూర్ రకం మిర్చి గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. పంటలు, ఎరువులు, పురుగుమందులపై జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి రైతులు పురుగుమందులపై రూ.50వేల పెట్టుబడి పెడితే 18% జీఎస్టీ పేరుతో రూ.9వేలు పన్ను కట్టాల్సి వస్తోందని వివరించారు. పంట అమ్మకాలపైనా జీఎస్టీ వసూలు చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. పంటలు, ఎరువులు, క్రిమిసంహారక మందులపై జీఎస్టీ ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎరువులపై పన్నులు, డీజిల్, పెట్రోల్‌పై కమీషన్లు దండుకుంటున్న కేంద్రప్రభుత్వం మిర్చి పంట ధరను 60% తగ్గించటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పరమ దుర్మార్గంగా వ్యవహరించే ప్రభుత్వాలున్న తరుణంలో ఉద్యమించకపోతే రైతు సమస్యలు పరిష్కారం కావన్నారు. రైతులు పోరాటాలను నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.

**స్పందించకపోతే మంత్రుల క్యాంప్ కార్యాలయాల ముట్టడి : నున్నా నాగేశ్వరరావు**

ఈ సీజన్‌లో ఇప్పటికీ రెండుసార్లు మిర్చి ధరల పెంపుపై ఆందోళనలు చేశాం...మిర్చి రైతులు మరణిస్తున్నారు.. ఇప్పటికీ జిల్లాలో నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు.. ఇకన్నైనా స్పందించకపోతే మిర్చి రైతులతో మంత్రుల ఇళ్లు, క్యాంప్ కార్యాలయాలు ముట్టడిస్తామని తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర నాయకులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హెచ్చరించారు. వివిధ రకాల తెగుళ్లకు రైతు ఒక్కసారి పురుగుమందు కొడితే ఎకరానికి రూ.2వేలకు పైగా ఖర్చు వస్తుందని, అలాంటిది సీజన్‌కు 20 సార్లకు పైగా పిచికారీ చేయాల్సి వస్తోందన్నారు. పురుగుమందులపై రూ.లక్ష పెట్టుబడికి జీఎస్టీ కేంద్రానికి రూ.18వేలు చెల్లిస్తున్నామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేకులుగా ఉన్నాయన్నారు. ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటుకు ఎంపీ రఘురాంరెడ్డి చొరవ తీసుకోవాలని కోరారు. మిర్చి ధర రూ.15వేలకు తగ్గకుండా చూస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మిర్చి బోర్డు ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ రైతుసంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బంతు రాంబాబు కోరారు. సుగంధద్రవ్యాల బోర్డు నుంచి విడదీసి మిర్చి బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో తెలంగాణ రైతుసంఘం రాష్ట్ర నాయకులు యర్రా శ్రీకాంత్, జిటల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, నాయకులు భూక్యా వీరభద్రం, వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావ్, రైతుసంఘం సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, కొక్కెర పుల్లయ్య, పొన్నం వెంకటేశ్వరరావు, ఆయిల్‌పామ్ రైతుసంఘం నాయకులు మహేశ్వరరెడ్డి, రైతుసంఘం నాయకులు ఎస్.నవీన్‌రెడ్డి, తాళ్లపల్లి కృష్ణ, ఊరడి సుదర్శన్‌రెడ్డి, కొమ్ము శ్రీను తదితరులు పాల్గన్నారు.

## పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

**విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్, ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే): రానున్న పదవ తరగతి పరీక్షల పట్లఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధతపై మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం పదవ తరగతి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. వారికి అవసరమైన స్టడీ మెటీరియల్ అందించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి పరీక్షలు పూర్తయ్యే వరకు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపవలసిందిగా కోరాలని అన్నారు. నాలుగు మోడల్ ప్రశ్నపత్రాలను ప్రత్యేకంగా తయారుచేసి విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించాలని ఎంఈఓ లకు సూచించారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులునిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఇందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని ఎంఈఓలను ఆదేశించారు. ఫ్యాన్లు, లైట్లు, తాగునీరు వంటి వసతులు ఏర్పాటు చేయాలన్నారు. సాయంత్రం విద్యార్థులు అలసిపోకుండా స్నాక్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు ప్రభుత్వ హాస్టళ్ళను సందర్శించి విద్యార్థుల చదువును పర్యవేక్షించాలని అన్నారు. హాస్టల్ లోని విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించాలని తెలిపారు. కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదో తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్ళను శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి,జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి,క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## డ్రైన్ నిర్మాణానికి సహకరించండి

**బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే**

**-తెలంగాణ కాలనీ లో క్షేత్ర స్థాయి లో పరిశీలన...**

వరంగల్ ( వాయిస్ టుడే ) ఫిబ్రవరి 18 : తెలంగాణ స్థానిక కాలనీవాసులు డ్రైన్ నిర్మాణానికి సహకరించాలని బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అన్నారు. నగర పరిధిలోని 42 వ డివిజన్ తెలంగాణ కాలనీలో డ్రైన్ ఏర్పాటుకు టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు నిర్వహించిన కార్యక్రమం లో కమిషనర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్థానిక ప్రజల యొక్క సౌకర్యార్థం డ్రైన్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకోసం స్థానికుల తో పాటు సదరు యాజమాన్యం సహకరించాలని వారికి న్యాయం చేస్తామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఇన్చార్జి సిపి రవీంద్ర రాడే కర్ ఈ ఈ శ్రీనివాస్ టి పి ఎస్ అనిల్ ఏ ఈ మోజామిల్ తదితరులు పాల్గొన్నారు.





## టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత, బీమా పత్రాలు అందజేత : కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా: ఫిబ్రవరి.18 (వాయిస్ టుడే) గోదావరిఖని: జర్నలిస్టులందరికీ వ్యక్తిగత ప్రమాద భీమా తప్పనిసరి అని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. టీ.ఎస్.జే.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. టీఎస్ జెయు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని అన్నారు. కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆవునూరి సంపత్ లతో పాటు జిల్లా నూతన కమిటీ బాధ్యులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఎన్నికైన టీ ఎస్ జె యూ పెద్దపల్లి జిల్లా నూతన కమిటీ.. అధ్యక్ష కార్యదర్శులుగా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, కారెంగుల సురేష్ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీ ఎస్ జే యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని రాష్ట్ర జాయింట్ సెక్రటరీ లు రావుల నరేష్, ఆవునూరి సంపత్ లు ప్రకటించారు. అధ్యక్షులుగా బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్ ,ప్రధాన కార్యదర్శిగా కారెంగుల సురేష్, కోశాధికారిగా ఇజ్జగిరి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా కొయ్యల రాజమల్లు, పరకాల లక్ష్మీనారాయణ గౌడ్, సహాయ కార్యదర్శులుగా తోట సతీష్, దాసరి వెంకట్, కన్నూరి హరీష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీలుగా కండె రవీందర్, కలువల రవికుమార్, ఈసీ మెంబర్లుగా తాంబూరి తిరుమలేష్ , కె రాజేందర్, సంకే రాజు, కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని గెలిపించండి

**బిజెపి మహిళా మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య**



పెద్దపల్లి జిల్లా: జనవరి. 18 (వాయిస్ టుడే) గోదావరిఖని: MLC గ్రాడ్యుయేట్స్ మరియు టీచర్స్ ఎలక్షన్ లో భాగంగా BJP ఎంఎల్సీ అభ్యర్థులు సి.అంజిరెడ్డి మరియు మల్కా కొమరయ్యా ని గెలిపించాలని గోదావరిఖని స్టేడియం లో మార్నింగ్ వాకర్స్ ని, గ్రేడియేట్ స్టూడెంట్స్ ని ఓట్లు అభ్యర్థించడం జరిగింది. ఈ కారిక్రమం లో బిజెపి మహిళా మోర్చా నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్,సీనియర్ నాయకులు మహావాది రామన్న ,పెద్దపల్లి రవీందర్,సుల్వా లక్ష్మణ్,దాసరి శ్రీను,కొమ్మల స్వామి,మేకల శివ ,మేడి రాజు,అశోక్,రాములు ,సతీష్,శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు. నిరుద్యోగుల భవిష్యత్తు కోసం,టీచర్స్ ల సమస్యల పరిష్కారం కోసం బిజెపి ఎంఎల్సీ అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి వుంటదని ఓటర్లని కోరడం జరిగింది.




## పట్టభద్రులంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి పట్టం కట్టాల్సిందే..

**బీసీల అభ్యున్నతి కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం**

**పులి ఆంజనేయులు గౌడ్**

కరీంనగర్,ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పట్ట బద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతీ యువకులను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా పాటిస్తూ గడిచిన సంవత్సర కాలంలోనే కనీవిని ఎరుగని రీతిలో 56 వేల ప్రభుత్వ ఉద్యోగ కొలువులను ఇచ్చి మాట నిలబెట్టుకున్నది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి కనీసం ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించినటువంటి దద్దమ్మ ప్రభుత్వం దానికి తోడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి పది సంవత్సరాలు కాలం వెళ్లదీసి మరోసారి రెండు పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం కుట్రలు కుతంత్రాలు చేస్తుంది దీనికి నిదర్శనమే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఖరారు చేయకపోవడం అనేది స్పష్టం. ఈరోజు పట్టభద్రుల ఎమ్మెల్సీ కోసం బిఆర్ఎస్ మరియు బిజెపి ఒక్కటై చీకటి ఒప్పందాన్ని కుదుర్చుకొని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలకు పూనుకుంటుంది. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాబోయే పట్టబద్దుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉట్కూరి నరేందర్ రెడ్డిని గెలిపిస్తే మరింత ఉత్సాహంతో నిరుద్యోగ యువతీ యువకులకు చేయూతనందిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే బీసీ కులగణన చేపట్టి దేశంలోనే చారిత్రక నిర్ణయాన్ని లిఖించింది. రాబోయే రోజుల్లో బీసీలకు చట్టసభలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో మేమెంతో మాకంత అనే నినాదాన్ని రాహుల్ గాంధీ పిలుపు మేరకు రేవంత్ రెడ్డి మరియు బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ఆధ్వర్యంలో ముందుకెళ్తుందని కాబట్టి బిజెపి బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు పట్టించుకోకుండా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పురం రాజేశం, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రామిడి తిరుపతి రెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ అధికార ప్రతినిధి పోతుగంటి శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, నాయకులు కొలగాని అనీల్, పాల్గొన్నారు.



## ప్రశాంతి నిలయంలో విద్యార్థులకు నిత్యావసర మరియు వ్యక్తిగత వినియోగ వస్తువుల పంపిణీ

కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 18 (వాయిస్ టుడే):మ్యాక్స్ ఫౌండేషన్ సహకారంతో రైజింగ్ సన్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వెలిచాల గ్రామ శివారులోని ప్రశాంతి నిలయంలో ఉన్న పిల్లలకు అల్పాహారానికి సంబంధించిన మరియు వ్యక్తిగత వినియోగ వస్తువులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రైజింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షులు, యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జుట్టు నూనె, హెయిర్ బ్రష్, సబ్బులు వంటి అవసరమైన వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మ్యాక్స్ ఫౌండేషన్ సంస్థ ఫౌండర్ మహేష్ కుమార్ మ్యాక్స్ మాట్లాడుతూ,సామాజిక బాధ్యతగా పిల్లలకు 11వేల రూపాయల విలువ గల ఆరోగ్యకరమైన అల్పాహారం అందించడం, వారి వ్యక్తిగత పరిశుభ్రతకు అవసరమైన వస్తువులను అందించడం మా లక్ష్యం అని తెలిపారు. తదనంతరం యువజన అవార్డు గ్రహీత గజ్జెల అశోక్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలకు స్థానిక వ్యక్తులు,దాతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరై పిల్లలకు సహాయంగా ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైజింగ్ యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి జేరిపోతుల మహేష్, సహాయ కార్యదర్శి గజ్జెల నవీన్ కుమార్ పాల్గొన్నారు.



## కొదురుపాకలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ రజిత

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఫిబ్రవరి 18 : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత బోయినపల్లి మండలంలోని కొ దురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రిపోర్టులను పరిశీలించినారు. మాత శిశు ఆరోగ్య కార్యక్రమం, ఎన్ సి డి( క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్), రక్తపోటు మధుమేహం, టిబి, లెప్రసీ, లాంటి కార్యక్రమములను లక్ష్యా లు సాధించాలని, సాధారణ ప్రసవాలు జరుగునట్లు ప్రోత్సహించి మాతా శిశుం మరణాలు తగ్గించాలని ఈ సందర్భంగా సూచించినారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిని డాక్టర్ ప్రియాంక , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 19 ఫిబ్రవరి 2025



## సీఎం రేవంత్ ను కలిసిన ఎంపీ, ఎమ్మెల్యేలు

### వరంగల్ అభివృద్ధికి రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించాలి

### రెండవ రాజధానిగా వరంగల్ ను అభివృద్ధి చేసేందుకు కృషి: సీఎం

ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్ బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో మంగళవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కేఆర్ నాగరాజు లతో కలిసి వరంగల్ అభివృద్ధికి రానున్న బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఎంపీ డా. కడియం కావ్య సీఎం రేవంత్ రెడ్డి ని విజ్ఞప్తి చేశారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా వరంగల్ నగర అభివృద్ధికి ఇచ్చిన హామీలు అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ఎయిర్ పోర్ట్ అభివృద్ధి, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, టెక్స్ టైల్ పార్క్ అభివృద్ధితో పాటు ఐటి, పర్యాటక, పారిశ్రామిక అభివృద్ధి జరిగే విధంగా రానున్న బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి ని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వరంగల్ నగరాన్ని అన్ని రంగాలలో హైదరాబాద్ నగరానికి ధీటుగా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. దానికి అనుగుణంగానే బడ్జెట్ కేటాయింపులు ఉంటాయని తెలిపారు. వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. దీంతో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఆర్థిక సహాయం అందజేత

కోదాడ /నడిగూడెం: ఫిబ్రవరి 18(వాయిస్ టుడే ప్రతినిధి.) సూర్యాపేట జిల్లా ,నడిగూడెం మండలం, సిరిపురం గ్రామానికి చెందిన ఎస్.కె సయ్యద్ హుస్సేన్ (40) ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా,1997-98 పదవ తరగతి బ్యాచ్ జడ్.పి.హెచ్ సిరిపురం,తరపున అందరు ఫ్రెండ్స్ కలిసి వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 40 వేల రూపాయలు వాళ్ళ పిల్లల పేరు మీద ఫిక్సెడ్ డిపాజిట్ చేయించి వారికి ఇవ్వడం జరిగినది. దాతలను, కుటుంబ సభ్యులు ,గ్రామస్తులు అభినందించారు.



## తాత వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నుల పంపిణీ

రామకృష్ణాపూర్ ఫిబ్రవరి 13 (వాయిస్ టుడే): రామకృష్ణాపూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో క్యాతనపల్లి పంచాయతీ మొట్టమొదటి ఏకగ్రీవ సర్పంచి బద్రి వెంకటయ్య పటేల్ 38వ వర్ధంతిని పురస్కరించుకొని వారి మనవడు బద్రి సంతోష్ కుమార్ ఆద్వర్యంలో పట్టణ ఎస్.ఐ రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు చేతుల మీదుగా విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్యాతనపల్లి గ్రామపంచాయితీ గా ఉన్నప్పుడు మొట్టమొదటి ఏక గ్రీవ గ్రామ సర్పంచ్ బద్రి వెంకటయ్య పటేల్ 1958 నుండి 1971 వరకు 13 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించారని వారి జ్ఞాపకార్థం పదవ తరగతి విద్యార్దినిలు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని గవర్నమెంట్ స్కూలులో చదువుకుంటున్న పిల్లలందరికి ప్యాడ్లు, పెన్నులు అందజేయడం చాలా సంతోషకరమని విద్యార్థినిలు చదువుపై దృష్టి సారించి మంచి ఉత్తీర్ణత సాధించాలని,ఇంకా మరెన్నో విజయాలు అధిరోహించాలని చదువుతున్న పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలని సూచించారు. ఈ య్నొక్క కార్యక్రమంలో అమరవాది గ్రామస్తులు, పాఠశాల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్‌కు సన్మానం

కోదాడ ,ఫిబ్రవరి18 (వాయిస్ టుడే ప్రతినిధి.) జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు కు వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో ఘన సన్మానం మంగళవారం నాడు వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యం లో సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నికైన వంగవీటి రామారావు కు కొమరబండలోని వారి స్వగృహంలో వాసవి క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు కలిసి శుభాకాంక్షలు తెలిపి,శాలువాతో సన్మానించి, బొకే అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు,సెక్రటరీ పత్తి నరేందర్,కోశాధికారి వెంపటి ప్రసాద్, ఆర్ సీ బెలిదే భరత్, ఐపిసి పబ్బా గీతా దేవి, వాసవి క్లబ్ సభ్యులు ఇమ్మడి సతీష్ బాబు,వాసవి క్లబ్ గౌరవ సలహాదారులు గుడుగుంట్ల సాయి,బండారు శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.




# ప్రతి హాస్టల్‌లో అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు: జిల్లా కలెక్టర్





### గురుకుల బాలికల పాఠశాలలో హాస్టల్ నిద్ర చేసిన కలెక్టర్

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ప్రతి హాస్టల్ లో నిబంధనల మేరకు అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని డాక్టర్ పి.వి రంగారావు తెలంగాణ రాష్ట్ర బాలికల గురుకుల పాఠశాల కళాశాలను హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కళాశాలలోని విద్యార్థినుల తరగతి గదులు, డార్మెట్రీ, వంట గదులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థినులకు వండిన భోజనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాల, కళాశాలలో ఎంత మంది విద్యార్థినులు ఉన్నారని ప్రిన్సిపల్ ఆఫ్రిన్ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులను విజ్ఞాన యాత్రలకు తీసుకెళుతున్నారా అని కలెక్టర్ అడిగారు. పీఎం శ్రీ, అమ్మ ఆదర్శ పాఠశాలల కింద మంజూరైన పాఠశాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పీఎం శ్రీ పథకం కింద విద్యార్థినులకు, పాఠశాలలో సమకూరిన సదుపాయాల వివరాలను, ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లోని గ్రంథాలయాన్ని పరిశీలించి విద్యార్థినులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల కళాశాలలో 550 మంది విద్యార్థులు ఉన్నారని పేర్కొన్నారు. గురుకుల పాఠశాల కళాశాలలోని వసతులను పరిశీలించినట్లు చెప్పారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల కళాశాలలో 24 లక్షల రూపాయలతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను పరిశీలించినట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పది రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. హాస్టల్ లో మెష్ డోర్ల ఏర్పాటుకు ఆర్డర్ ఇవ్వగా త్వరలోనే వాటిని అమర్చనున్నట్లు చెప్పారు. కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ మరమ్మతు పనులు పూర్తికానున్నాయని అన్నారు. కొత్తగా అమలులోకి వచ్చిన డైట్ ప్రకారం హాస్టల్ విద్యార్థినులకు అందించే భోజన పట్టికను పాఠశాలలో డిస్ ప్లే చేయడం జరిగిందన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అని పరిశీలించినట్లు తెలిపారు. రానున్న పదో తరగతి విద్యార్థినిలకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారా అని వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. ఉదయం హాస్టల్లోని పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అవసరాలను అడిగి తెలుసుకోనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 109 గురుకుల పాఠశాలలు ఉన్నాయని, వాటి పర్యవేక్షణకు జిల్లాస్థాయి అధికారులను నియమించినట్లు తెలిపారు. రెండు మూడు గురుకుల పాఠశాలలకు ఒక జిల్లా స్థాయి అధికారిని పర్యవేక్షణకు నియమించినట్లు చెప్పారు. రెగ్యులర్ గా జిల్లా స్థాయి అధికారులు హాస్టల్స్ ను సందర్శించి భోజనం చేయడంతో పాటు అక్కడి పరిస్థితులను తమ దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల చివరి వారం జిల్లాస్థాయి కమిటీ సమావేశమవుతున్నట్లు చెప్పారు. అధికారులు హాస్టల్స్ ను సందర్శించి అక్కడి సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తుండగా వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పాఠశాల పీఎం శ్రీ పథకం కింద ఎంపికైందని, ఈ పథకం కింద మంజూరైన నిధులతో అదనపు అభివృద్ధి పనులను చేపట్టాలని ఆదేశించినట్లు చెప్పారు. పీఎం శ్రీ పథకం కింద విద్యార్థుల సంఖ్యను బట్టి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. పీఎం శ్రీ పథకం జిల్లాలో ఎంపికైన 19 పాఠశాలలకు 2కోట్ల 20 లక్షల రూపాయలు మంజూరయ్యాయని, ఇందులో ఒక కోటి 50 లక్షలు పాఠశాలల్లో వివిధ వసతులు కల్పనకు నిధులు ఖర్చు చేసినట్లు తెలిపారు. మిగతా అభివృద్ధి వసతుల కల్పనకు మిగతా నిధులను వెచ్చించనున్నట్లు తెలిపారు. ప్రతి నెల ఐదు వరకు హాస్టల్స్ ను సందర్శిస్తున్నట్లు తెలిపారు. రెగ్యులర్ గా జడ్పీ ఇతర పాఠశాలలో కాకుండా ఐదు వరకు హాస్టల్స్ ను సందర్శించి అక్కడి వసతులను తనిఖీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎక్కడైతే ఇన్ఫ్రాస్ట్రక్చర్ సమస్యలు ఉన్నాయో ఉన్న నిధులతో సమకూర్చుతున్నట్లు చెప్పారు. రెగ్యులర్ మెయింటెనెన్స్ తప్పనిసరిగా హాస్టల్స్ లో ఉండాలని నిర్దేశిస్తున్నట్లు తెలిపారు. మెనూ ప్రకారం భోజనం అందించే విధంగా, అదేవిధంగా శానిటేషన్, టాయిలెట్స్ నిర్వహణ బాగుండేలా చూసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అనంతరం హాస్టల్ ప్రిన్సిపల్, అధికారులతో సమావేశమై పాఠశాల కళాశాల గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ కు చెందిన విద్యార్థినులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు. అనంతరం హాస్టల్లో విద్యార్థినులు, డీఈఓ, మహిళా ఉపాధ్యాయిను లతో రాత్రి బస చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో వాసంతి, అడిషనల్ డిఆర్డివో శ్రీనివాసరావు, ఎంపీడీవో వీరేశం, ఎంఈవో సునీత రాణి, పంచాయతీరాజ్ ఏఈ వినయ్ రెడ్డి, పాఠశాల కళాశాల ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.



## కెరమేరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చట్టాలపై అవగాహన సదస్సు

కొమరం భీం జిల్లా కెరమెరి వాయిస్ టుడే : కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ శ్రీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో ఈ రోజు కెరమేరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో షీ టీం మరియు భరోసా సెంటర్ ఆధ్వర్యంలో విద్యార్థి, విద్యార్థినులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డబ్ల్యూ.ఎస్.ఐ శిరీష మరియు భరోసా ఇంచార్జ్ డబ్ల్యూ.ఎస్.ఐ తిరుమల, బాలబాలికలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్, ఫోక్సో చట్టం, పోక్సో చట్టం ప్రకారం శిక్షలు, బాల్య వివాహ నిరోధక చట్టం వంటి అంశాలపై వివరించారు. అదేవిధంగా, అత్యాచార బాధితులు భరోసా సెంటర్ లో ఎలా ఆశ్రయించవచ్చో, భరోసా సెంటర్లో అందించే సేవల గురించి కూడా అవగాహన కల్పించారు. షీ టీం ఇంచార్జ్ ఎస్సై వెంకటేశ్వర్ మాట్లాడుతూ, మహిళలపై హింస, ఈవ్టీజింగ్, సైబర్ క్రైమ్‌లను ఎదుర్కొంటున్న వారికి షీ టీమ్ ను సంప్రదించాలని సూచించారు. అలాగే, సోషల్ మీడియా వేదికలైన ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని ఉపయోగించే సమయంలో వ్యక్తిగత భద్రతపై జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది, షీ టీం సభ్యులు శ్రీలత, భరోసా సభ్యురాలు విజయ తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్‌లకు ఘన సన్మానం




వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట వంగపల్లి ప్రాథమిక పరస్పర సహకార సంఘం అధ్యక్షులు శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు యాదగిరిగుట్ట చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి గఅయిదు సంవత్సరాలు పదవి కాలం విజయవంతంగా నిర్వహించిన శుభ సందర్భంగా యాదగిరిగుట్ట BRS పార్టీ పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్లు అయిన కంబాల మల్లేశం, బత్తిని రామకృష్ణ, మేకల రాజు, ధీరావత్ రమేష్ చైర్మన్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ కొండం అరుణ అశోక్, ధీరావత్ బుజ్జిశంకర్ నాయక్, గుండ్ల సరిత మల్లారెడ్డి, ఎంపిటిసి కాళ్లే అయిలయ్య, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


# వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగానికి కీలక పాత్ర

### క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో అవకాశాలపై సింగరేణి అధ్యయనం

### ఎంఈఏఐ జాతీయ సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 18: మన దేశాన్ని 2047 నాటికి అగ్రదేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించుకున్న వికసిత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం పాత్ర అత్యంత కీలకమని ముఖ్యంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో గణనీయమైన పురోగతి సాధించాల్సిన అవసరం ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు ప్రోత్సాహంతో క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో ఉన్న అవకాశాలపై సింగరేణి ఆధ్వర్యంలో అధ్యయనానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా మైనింగ్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం, బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా ఈ రంగంపై దృష్టిసారిస్తోందన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో బొగ్గు , ఇనుము తదితర ఖనిజాన్వేషణ పెద్ద ఎత్తున సాగుతోందని,




రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్ కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో "ఖనిజ అన్వేషణ: ఆత్మనిర్భర్ వికసిత భారత్ %-% 2047 వైపు ముందడుగు" అన్న అంశంపై హైదరాబాద్ లో రెండు రోజుల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు.

లిథియం, కోబాల్ట్, నికెల్ తదితర అరుదైన ఖనిజాల అన్వేషణ చేపట్టడం ద్వారా భవిష్యత్ టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడిన వాళ్లం అవుతామన్నారు. ముఖ్యంగా మన దేశాన్ని 2070 నాటికి నెట్ జీరో గా మార్చాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ అరుదైన ఖనిజాల అన్వేషణ ప్రస్తుతం అత్యవసరమన్నారు. వీటి కోసం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ అనుమతుల జారీని వేగవంతం చేయడం ద్వారా ముందడుగు వేయొచ్చన్నారు. అదే సమయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ లాంటి అత్యాధునిక సాంకేతికతలను మైనింగ్లో విస్తృతంగా ఉపయోగించు కోవాలన్నారు. అక్రమ మైనింగ్ను నిరోధించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడవచ్చన్నారు.

ఈ సదస్సులో ఎన్ ఎం డీ సీ డైరెక్టర్(కమర్షియల్) వి.సురేశ్, డైరెక్టర్ (టెక్నికల్) , ఎంఈఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్ వినయ్ కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.విశ్వనాథ్, సలహాదారు ఎ.కె.శుక్లా, విశ్రాంత డైరెక్టర్ సత్పతి, ఎన్ ఎల్ సీ విశ్రాంత సీఎండీ సురేంద్ర మోహన్ మాట్లాడారు. సింగరేణి జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, ఎంఈఏఐ సభ్యులు, మైనింగ్ రంగ నిపుణులు పాల్గొన్నారు.

# రైతుల గోడు పట్టదా... రేవంత్ రెడ్డి?

**సాగుకు నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయి**

**కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తగులుతుంది**

**తక్షణమే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగంలో తేవాలి**

**ప్రభుత్వానికి జల విధానం లేదా ?**

**మహిళల ఏమీ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం**

**గందరగోళం.. కాకిలెక్కలతో కాలం వెల్లదీస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం**



సూర్యాపేట, ఫిబ్రవరి18( వాయిస్ టుడే ప్రతినిధి) : ప్రభుత్వం సాగునీళ్లు ఇవ్వక రాష్ట్రంలో పంటలు ఎండుతున్నాయని, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల గోడు పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలు ఎండి రైతులు ఆందోళన చెందుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఇంకా మాటలు చెబుతూ మభ్యపెడుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తలుగుతుందని శపించారు. తెలంగాణకు నీళ్లు మలపాలన్న సోయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని, రాజకీయ కక్షతో మేడిగడ్డను వాడుకోక తెలంగాణను ఎండబెడుతున్నారని మండిపడ్డారు. మంగళవారం నాడు పెద్దగట్టు లింగమంతుల స్వామివారి జాతరలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని చౌడమ్మ తల్లికి బోనం సమర్పించారు. లింగమంతుల స్వామి వారిని దర్శించుకున్న అనంతరం సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.

ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 199 టీఎంసీలతో బనకచర్లలో ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిందని, అనుమతుల కోసం ఆ రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నాలు చేస్తున్నారని, కానీ మన ముఖ్యమంత్రి మాత్రం కనీసం నాగార్జున సాగర్ ను కూడా మన ఆధీనంలోకి తీసుకురాలేకపోయారని విమర్శించారు. కాళేశ్వరం ద్వారా సూర్యాపేట జిల్లాలో కేసీఆర్ గోదావరి జలాలను పారించారని, కృష్ణా పరివాహక ప్రాంతంలోనూ గోదావరి నుంచి నీళ్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ దని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో కోదాడ నియోజకవర్గానికి కాళేశ్వరం ద్వారా లక్షా 22 వేల ఎకరాలకు నీళ్లు అందించారని వివరించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదని ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని ప్రశ్నించారు. ఇప్పుడు నీళ్లు ఎందుకు తేవడం లేదో చెప్పాలని మంత్రి ఉత్తమ్ కు సవాలు విసిరారు. రాజకీయ కక్షతోనే మేడిగడ్డ ప్రాజెక్టును వినియోగించడం లేదని ఇంజనీర్లు చెబుతున్నారని చెప్పారు. మరో 40 రోజుల పాటు నీళ్లు ఇస్తేనే పంటలు చేతికొచ్చే అవకాశం ఉంటుందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నీళ్లు ఇవ్వడం లేదని ఎండగట్టారు.


పోయిన ఏడు నీళ్లు ఇవ్వక సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో 4 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని, నీళ్లు ఇస్తామని చెప్పి ప్రభుత్వం ఇవ్వకపోవడం వల్లనే అప్పుడు పంటలు ఎండిపోయాయని తెలిపారు. ఈ మొత్తం వ్యవహారానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాలో పంటలు ఎండిపోతున్నాయంటే ఆ పాపం, ఉసురు మంత్రి ఉత్తమ్ కు తగులుతుందని స్పష్టం చేశారు. జిల్లా మంత్రియే కాకుండా సాగునీటి శాఖ మంత్రిగా ఉండి ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వని మంత్రి ఉన్నా ఒకటే లేకున్నా ఒకటేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజంతా కేసీఆర్ ను తిట్టుకుంటూ తిరిగితే కాంగ్రెస్ నాయకులకు ఒరిగేదేమీ లేదని, ప్రజల కోసం పని చేయాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు.

కేసీఆర్ ప్రజల పట్ల, రాష్ట్రం పట్ల ప్రేమతో పరిపాలించారని, కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఏ ఒక్క అంశంపై ఆలోచన చేయకుండా పాలిస్తున్నారని చెప్పారు. "14 నెలల్లో 30 సార్లు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లారు. ఎవరు ఏమనుకున్నా ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దల కాళ్లు పట్టుకుంటా అన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నారు. మహిళలకు ఒక్క కార్యక్రమాన్ని కూడా చేయని కాంగ్రెస్ ప్రభుత్వం. మహిళల అంశాలపై ముఖ్యమంత్రి కనీసం ఒక సమీక్ష చేయలేదు. మహిళలకు ప్రభుత్వం ఏమి చేయలేదు. ఏం చేశారో చెప్పడానికి ప్రభుత్వ పెద్దలు చర్చకు రావాలి" అని సవాలు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలకు పెద్దపీట వేశామని, మహిళా అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో మహిళలపై నేరాలు చేయాలంటే వెన్నులో వణుకుపుట్టేదని, కానీ ఇప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు రాష్ట్రంలో మతకల్లోలం లేని ప్రాంతమే లేదని, కాంగ్రెస్ పార్టీ పాలనలో శాంతి భద్రతల సన్నగిల్లాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఏ వర్గానికి కాంగ్రెస్ చేసిందేమీ లేదని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ కోసం కేసీఆర్ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎస్సీ, బీసీల జనాభాను తక్కువ చేసి చూపిస్తున్నదని ఎత్తిచూపారు. గందరగోళం.. కాకిలెక్కలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెల్లదీస్తున్నారని మండిపడ్డారు.

బీఆర్ఎస్ పార్టీ గల్లా పట్టుకొని అడిగితే రైతు రుణమాఫీని ప్రభుత్వం ప్రకటించిందని, కానీ ఎవరికీ సంపూర్ణంగా రుణ మాఫీ కాలేదని చెప్పారు. రైతుభరోసా ఒక్కో గ్రామంలో సగం మంది రైతులకు కూడా రాలేదని అన్నారు. రైతులను కూడా మోసం చేస్తూ రేవంత్ రెడ్డి పైశాచికానందం పొందుతున్నారని విరుచుకుపడ్డారు.

## చౌడమ్మ తల్లికి బోనం సమర్పించిన ఎమ్మెల్సీ కవిత

సూర్యాపేట : పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా చౌడమ్మ తల్లికి కవిత బోనం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. బోనం ఎత్తుకుని ఆలయం వద్దకు చేరుకున్న కవితకు పూజారులు ఘనస్వాగతం పలికారు. పూజల అనంతరం ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు లింగమంతుల జాతర శుభాకాంక్షలు తెలిపారు. చౌడమ్మ తల్లికి బోనం చెల్లిండం నా అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. సమ్మక్క సారక్క జాతర తరువాత రెండో అతి పెద్దదైన లింగమంతుల జాతర తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు నిదర్శనంగా నిలుస్తుంది అని తెలిపారు. కేసీఆర్ హయాంలో జాతరకు రూ.14 కోట్ల నిధులు కేటాయించి ఆలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేశామన్నారు. ఈ ప్రభుత్వం కూడా సౌకర్యవంతమైన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాం అని కవిత పేర్కొన్నారు.



## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రథమ పుత్రిక అరుంధతి పుట్టిన రోజు సందర్భంగా లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యప్రథమ పుత్రిక అరుంధతి పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి దర్శనం అనంతరం బీర్ల అయిలయ్య వారి కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం అందజేసి ప్రసాదం అందించారు. అనంతరం వారి స్వగృహంలో కుటుంబ సభ్యుల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి తన కూతురు అరుంధతి కేక్ తినింపించి శుభాకాంక్షలు తెలిపారు.

## గాంధీ చౌక్ నిర్వహణ మూనాళ్ళ ముచ్చటైన

**విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న శానిటరీ ఇన్స్పెక్టర్**

**జాతిపితకు మనం ఇచ్చే గౌరవం ఇదేనా**



వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 19 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో గాంధీ చౌక్ విగ్రహాన్ని కొత్తగా ఏర్పాటు చేసి అంగుళం ఆర్భాటాలతో తీర్చిదిద్దారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కూడళ్ల అభివృద్ధి నిర్మాణం చౌక్లపై మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు గత రెండు నెలల క్రితం గాంధీ చౌక్ దగ్గర గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి దానికి సంబంధించిన వాటర్ ఫాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది కానీ దాని యొక్క నిర్వహణ మాత్రం తూతూ మంత్రంగా కొనసాగుతుంది గత కొద్ది రోజులుగా అందులోని నీరు తీయడం లేదు కొత్తనీరు నింపడం లేదు అందులో చెత్త చెదారం వాటర్ బాటిల్స్ దోమలు ఈగలు లాంటివి గుళ్ళు కడుతున్నాయి అంతేకాకుండా ఆ యొక్క నీరు కంపు కొడుతుంది గాంధీ దగ్గర కాసేపు కూర్చుందామని వృద్ధులు ఆత్రుతగా ఉంటారు కానీ వృద్ధులు కూర్చోవడానికి భయపడుతున్నారు మురుగునీరు జమ కావడం వలన దోమలు ఈగలు కూర్చోవడానికి ఇబ్బందికరంగా మారాయి హుస్నాబాద్ పట్టణంలో సానిటరీ వ్యవస్థ నిర్వాహణలోపం కొట్టొచ్చినట్టుగా అవుపడుతుంది గతంలో ఎన్ని సార్లు చెప్పిన శానిటరీ ఇన్స్పెక్టర్ తీరు మారడం లేదు ఇకనైనా అధికారులు మేల్కొని గాంధీచావుకును శుభ్రం చేసి ప్రజల యొక్క ప్రాణాలను కాపాడవలసిందిగా గాంధీ ప్రజలు కోరుకుంటున్నారు అంతేకాకుండా ఇంత నిర్లక్ష్యంగా వహిస్తున్న సానిటరీ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ను ప్రజలు కోరుకోవడం జరిగింది




## చట్టాలపై మహిళలకు అవగాహన ఉండాలి

భీమదేవరపల్లి,ఫిబ్రవరి 18,( వాయిస్ టుడే ) భీమదేవరపల్లి మండలం ముల్కనూరు గ్రామంలో మార్గదర్శి మహిళా అభ్యుదయ సంస్థ సఖి అవగాహన కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి, సఖి కేసు వర్కర్ భారతి పాల్గొనడం అయినది. ఈ సందర్భంగా సఖి సెంటర్ యొక్క ముఖ్య ఉద్దేశాలు, అందించిన సేవలను వివరించడం అయినది. ప్రతి మహిళకు చట్టాలపై అవగాహన ఉండాలని అన్నారు. మహిళలపై గృహహింస, లైంగిక వేధింపులు, పనిచేసే చోట వేధింపులు, అత్యాచారాలు జరిగినప్పుడు సఖి సెంటర్ పనిచేస్తుందని అన్నారు. సమస్యలు ఎదురైనప్పుడు ఉమెన్స్ హెల్ప్ లైన్ 181, చైల్డ్ లైన్ నెంబర్ 1098 కాల్ చేస్తే తక్షణ సహాయం లభిస్తుందన్నారు. 08702452112,7382983088 నెంబర్ కు ఫోన్ చేస్తే బాధిత మహిళలకు సహాయం అందించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఎగ్జిక్యూటివ్ కుమారస్వామి, మార్గదర్శి మేనేజర్ పద్మ, కార్యదర్శి అనూష, పాలకవర్గ సభ్యులు స్వప్న, స్రవంతి, అంజలి, ఎస్ ఎస్ జి మెంబర్స్ పాల్గొనడం జరిగింది

## సమ్మక్క సారక్క ఎక్స్ రోడ్ వద్ద 10 క్వింటాళ్లు రేషన్ బియ్యం పట్టివేత



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 18( వాయిస్ టుడే):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం సమ్మక్క సారక్క ఎక్స్ రోడ్ వద్ద వెహికల్ చెకింగ్ చేయుచుండగా అక్రమంగా సరఫరా చేస్తున్న రేషన్ బియ్యన్ని ముల్కనూర్ పోలీసులు పట్టుకున్నారు. ములకనూరు గ్రామానికి చెందిన కస్తూరి శివప్రసాద్ దగ్గర నుంచి 10 క్వింటాల రేషన్ బియ్యం,బొలెరో వాహనాన్ని పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిబాబు తెలిపారు. ఎవరైనా రేషన్ బియ్యం అక్రమంగా తరలించిన, కొన్నా అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## కందులు మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా కేంద్రం ఎకరానికి ఏడు క్వింటాళ్లు కొనుగోలు చేయాలి

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి**



వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 19 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కందుల కొనుగోలు పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినదని మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఎకరానికి మూడు క్వింటాళ్లు 30కేజీ మాత్రమే కొనుగోలు చేయాలని జీవోలో ఉన్నదని తెలిపారు. ఇట్టి విషయంలో స్థానిక మంత్రి పోన్నం ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి లేఖ ద్వారా క్వింటాలకు ఏడు క్వింటాళ్లు కొనుగోలు చేయాలని కోరినారని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తరుపున జిల్లా కలెక్టర్ కి పలుమార్లు ఈ ప్రాంతంలో ఈ సంవత్సరం కందులు క్వింటాలుకి 6 నుండి 7 క్వింటాళ్లు పండినాయని మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని ఎన్నోసార్లు విన్నవించామని తెలిపారు. ఇట్టి విషయం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున ఈ ప్రాంత కేంద్రమంత్రి బండి సంజయ్ తక్షణమే స్పందించి మార్క్ ఫెడ్ ద్వారా కందులు ఏడూ క్వింటాలు కొనుగోలు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇట్టి విషయంలో రాజకీయాలు చేయడం తగదని అన్నారు. రైతులకు కొనుగోలు చేయుటకు రిజిస్ట్రేషన్ కాకపోతే తాత్కాలికంగా రిజిస్ట్రేషన్ చేయిస్తామని రైతులు అధైర్య పడవలసిన అవసరం లేదని అన్నారు.

# భూ సర్వే బలవంతంగాచేసిరైతులను ఇబ్బందులు పెట్టొద్దు

**ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించాలి**

**రైతులకు అన్యాయం చేస్తే బిఆర్ఎస్ పోరాటం చేస్తుంది బిఆర్ఎస్ పార్టీ నాయకుల స్పష్టం**



మక్తల్ ఫిబ్రవరి18 వాయిస్ టుడే ప్రతినిధి: నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భాగంగా ప్రభుత్వ అధికారులు భూ సర్వే బలవంతం చేసి రైతులను ఇబ్బందులు పెట్టి రైతులకు అన్యాయం చేస్తే వారికి తరపున తమ పార్టీ పోరాటం చేస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ మండల అధ్యక్షుడు మండల పార్టీ అధ్యక్షుడు ఏ మహిపాల్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతులు స్పష్టం చేశారు మంగళవారము మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో వారు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతులకు ముందు సమాచారం లేకుండా వారి పొలాల్లో సర్వే చేయడం వలన రైతులు ఆందోళన చెందుతున్నారని చెప్పారు అధికారులు సర్వే చేసే ముందు రైతులకు అవగాహన కల్పించి వారికి నోటీసులు ఇచ్చి సర్వే చేయాలని వారు డిమాండ్ చేశారు మండలంలోని కాట్రపల్లి ఎర్నాంగనపల్లి టేకులపల్లి కాచువార్ గ్రామాలకు చెందిన వందలాదిమంది రైతులు గత ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకున్న తమ విలువైన భూములు పోయాయని ఆందోళనలో ఉన్నారని వారికి అవగాహన కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందని వారు తెలిపారు ఎన్నో సంవత్సరాలుగా ఆ భూములపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న రైతులకు భరోసా కల్పించాల్సిన ఈ ప్రభుత్వ అధికారులు పోలీసులను కాపలాగా పెట్టుకొని భూ సర్వే చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు అదేవిధంగా రైతులకు ఏ జీవో ప్రకారం గా ఎంత నష్టపరిహారం ఎకరానికి ఇస్తున్నారని విషయాన్ని ముందే అధికారులు రైతులకు చెప్పాల్సిన అవసరం ఉందని వారు కోరారు చిన్న గోపులాపూర్ దగ్గర ఉన్న పంప్ హౌస్ సామర్థ్యాన్ని పెంచి నారాయణపేట కొడంగలు ప్రాజెక్టుకు నీళ్లు తరలించాల్సిన అవసరం ఉండగా అలాంటి చర్యలు ఈ ప్రభుత్వం చేపట్టడం లేదని అనుమానాలను వారు వ్యక్తం చేశారు నిజంగా ఈ ప్రభుత్వానికి ప్రాజెక్టులపై చిత్తశుద్ధి ఉంటే ప్రస్తుతం ఉన్నటువంటి పంప్ హౌస్ మోటార్లను మరియు కాలువల నిర్మాణాన్ని సామర్థ్యాన్ని సామర్థ్యం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు తెలిపారు ఈ పంప్ హౌస్ లో ఉన్న మోటార్ల సామర్థ్యాన్ని కాలువల సామర్థ్యాన్ని విస్తరించకపోతే ఎన్నో సంవత్సరాల కెళ్ళి నీళ్లు తీసుకుని సాగు చేసుకుంటున్నటువంటి సంగమండ బూత్పూరు రిజర్వాయర్ కింద ఉన్న రైతులకు నష్టం జరిగే ప్రమాదంఉన్నాయని వారు తెలిపారు అంతేకాకుండా మక్తల్ నియోజకవర్గం పరిధి వరకు ఓపెన్ కెనాల్ ద్వారా నీళ్లను తీసుకువెళ్లినట్లయితే ఈ ప్రాంత రైతులకు కొంత మేలు జరుగుతుందని వారు తెలిపారు గ్రావిటీ కెనాల్ ద్వారా తీసుకువెళ్తే బిఆర్ఎస్ పార్టీ వ్యతిరేకిస్తుందని రైతుల పక్షాన నిలబడుతుంది అని వారు తెలియజేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భూ సర్వే బలవంతం చేయకుండా పై విషయాలపైన పునరాలోచన చేసి ఈ ప్రాంత రైతులకు నష్టం జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని చెప్పారు ఒకవేళ తమ వైఖరిని మార్చుకోకపోతే రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ వారికి సంపూర్ణ మద్దతు తెలిపి ఈ వారికి న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు విలేకరుల సమావేశంలో కాట్రపల్లి ఎర్నాంపల్లి టేకులపల్లి కాచి వారు మంతనుకోడు గ్రామాలకు చెందిన రైతులు రామకృష్ణారెడ్డి సుదర్శన్ గౌడ్ విష్ణువర్ధన్ రెడ్డి అశోక్ రెడ్డి, శ్రావణ్ కుమారు నరసింహులు కురువ మల్లేష్ మక్తల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు అన్వర్ హుస్సేను మొగిలప్ప జగ్గాలి రాములు టిఆర్ఎస్ పార్టీ నాయకులు చందాపురం అశోక్ కుమార్ గౌడ్ రఘు జుట్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 18 : పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకాలు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం పట్టణంలోని అంబేద్కర్ భవన్ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత కలెక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలనతో తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. కేవలం పదవ తరగతి మాత్రమే ప్రామాణికంగా తీసుకోరాదని, పదవ తరగతి అనేది ఒక మెట్టు మాత్రమే పదవ తరగతి తర్వాత అనేక కోర్సులు చేయాలని అన్నారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే లక్ష్యాలను సాధించుకోవచ్చని అన్నారు. తాను కూడా విద్యార్థి దశలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నానని,పదవ తరగతి చదువుకునేటప్పుడు ఒక



మంచి ఇంజనీర్ అవుదామని అనుకున్నాను, తర్వాత నా లక్ష్యాలను మార్చుకొని పట్టుదలతో చదివి ఐఏఎస్ సాధించానని తన అనుభవాన్ని విద్యార్థులతో కలెక్టర్ పంచుకున్నారు. విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థుల కోసం ప్రత్యేక స్టడీ హావర్స్, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను నియమించి నిపుణులతో ప్రేరణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పరీక్షలకు కొన్ని రోజులే సమయం ఉన్నందున సమయాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు టీవీ, ఫోన్, సోషల్ మీడియా లాంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలన్నారు. వెనుకబడిన విద్యార్థులు పై ప్రత్యేక దృష్టి సాధించాలని, హాస్టల్లో విద్యార్థులను హాస్టల్ వార్డెన్లు ఉదయం, సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహించి జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శిక్షణ అందించాలని కలెక్టర్ అన్నారు.

అనంతరం విద్యాశాఖ రిసోర్స్ పర్సన్ లు సైదులు, నాగరాజు శేఖర్, నాగరాజు, విజయ భాస్కర్, శ్యాం చందర్ రావు లు విద్యార్థులకు శిక్షణ తరగతుల్లో వివిధ సబ్జెక్టుల్లో మెలకువలు నేర్పారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారిని అనసూర్య, ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు హనుమంతరావు, సునీత, హెచ్ డబ్ల్యు ఓ లు గజ్వేల్ శ్రీనివాస్, పద్మావతి, శశిరేఖ, కౌసల్య,రామ నరసయ్య, స్వప్న, కార్యాలయ సిబ్బంది నరసింహారావు, పార్వతి శశికళ, హేమంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## ఏరియాలోని జే.వి.ఆర్ సిహెచ్‌పిని తనిఖీ చేసిన డైరెక్టర్ (ప్రాజెక్ట్ & ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 18 : మంగళవారం న నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డైరెక్టర్ (ప్రాజెక్ట్ & ప్లానింగ్) కే. వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్ సిహెచ్‌పిని తనిఖీ చేశారు. డైరెక్టర్ (ప్రాజెక్ట్ %ഠ% ప్లానింగ్) జే.వి.ఆర్ సిహెచ్‌పి తనిఖీ చేసి, సిహెచ్‌పి నందు ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా పై సంబంధిత అధికారులతో సమీక్షించడం జరిగింది. కోల్ రిసీవింగ్ కాంప్లెక్స్ వద్ద బొగ్గు అన్లోడింగ్ చేయనప్పుడు వచ్చు సమస్యలను గూర్చి క్లుప్తంగా సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది ప్రైమరీ కోల్ క్రచర్ ఏరియాను తనిఖీ చేయడం జరిగింది జె.వి.ఆర్ సిహెచ్‌పి లోని డిశ్చార్జ్ పాయింట్లను తనిఖీ చేసి అక్కడనుండి వచ్చును దుమ్ము ధూళినీ ఎలా అరికట్టాలో సంబంధిత అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఇన్స్పెక్షన్ అయిన తర్వాత సంబంధిత అధికారులతో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లో మీటింగ్ కండక్ట్ చేసి సంబంధిత అధికారులతో చర్చించడం జరిగింది ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం షాలెం రాజు, జి ఎం (సివిల్) టి.సూర్యనారాయణ, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏజీఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ జేవిఆర్ఓసి ఎన్వీఆర్ ప్రహ్లాద్, కిష్టారం ఓసి ఎం.వి. నరసింహారావు, జెవిఆర్ సి. హెచ్.పి కే.సోమశేఖర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యం

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఫిబ్రవరి-18(వాయిస్ టుడే) : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉమ్మడి మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్,- కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం సుల్తానాబాద్, ఎలిగేడు, జూలపల్లి మండలాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశ నిర్దేశం చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రుని ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ప్రచారం నిర్వహించాలని సూచించారు. సంవత్సరం కాలంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అందించిన ఉద్యోగాలు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దానాయక్ దామోదర్ రావు,పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్,మండల అధ్యక్షులు చిలుక సతీష్, ఎలిగేడు మండల అధ్యక్షులు సమా రాజేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు..

## చదువుతో పాటు భవిష్యత్ మారుతుంది

### మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఫిబ్రవరి-18(వాయిస్ టుడే): సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ లో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ బాలురు గురుకుల లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్య శాఖ అధికారి రాజయ్య హాజరై ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సుల్తానాబాద్ యువ సంకల్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం అన్ని పాఠశాలలో పరీక్ష ప్యాడ్స్ ఉచితంగా అందజేయడం జరుగుతుందని, అన్నారు.ఈ కార్యక్రమానికి దాతగా ఆడిచర్ల శ్రీధర్ తన వంతు సహాయ సహకారాలు అందించడం జరిగింది. ప్రతి ఒక్క విద్యార్థి మంచి ఉన్నత స్థానంలో ఉండాలంటే చదువు ప్రధాన ఆయుధమని ప్రతి ఒక్కరు మంచి భవిష్యత్తు




కోసం మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు. అనంతరం యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ మా ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి మాకు అందినంత సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నామని రానున్న రోజులలో ఇది ఇలాగే కొనసాగిస్తామని, ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలకు దీటుగా ఉండాలన్నదే మా ఫౌండేషన్ లక్ష్యం అని అన్నారు.


# ఏ ఈ ఓల ఫోర్జరీ కేసులో రోజురోజుకు బయటకు వస్తున్న సంచలన నిజాలు

### ఏ ఈ ఓ లతో ఒప్పంద పత్రాలు రాసుకున్న వైనం


### ఇదంతా ఒక అధికారి సమక్షంలో జరిగినట్టుగా సమాచారం

వాయిస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 19 హుస్నాబాద్ ప్రతినిధి

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ఏఈఓ ల ఫోర్జరీ కేసు ఉదాంతంలో రోజురోజుకు సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి అయితే పత్తి పంట వేయకుండా నకిలీ టి ఆర్ లు సృష్టించి దాదాపు 945 క్వింటాళ్ల పత్తి కొనుగోలులో గోల్మాల్ జరిగినట్టుగా సమాచారం అయితే ఫోర్జరీ జరిగిన మాట వాస్తవమని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక ధ్రువీకరించడం జరిగింది అంతేకాకుండా ఫోర్జరీ జరిగిన తర్వాత విషయాన్ని ఏఈవోలు బయట పెట్టడంతో సదరు ఏవో ఓ అధికారి సమక్షంలో ఆ ఏఈఓ ల కు ఒక బాండ్ పేపర్ రాసి ఇచ్చినట్టుగా సమాచారం అందులో ఫోర్జరీ జరిగిన మాట వాస్తవమేనని భవిష్యత్తులో ఈ 18 టి ఆర్ లువలన ఏదైనా సమస్య వస్తే తానే బాధ్యత వహిస్తారని బాండ్ పేపర్ రాసి ఇవ్వడం జరిగింది ఇదంతా జరుగుతున్న అధికారులకు తెలిసినా కూడా వారు కూడా సదరు ఏవో కు వత్తాసు పలుకుతూ కాగితాలు రాయించిన వైనం



అంతేకాకుండా గతంలో ఏవో పై అనేక ఆరోపణలు ఉన్నాయి రైతు బీమా విషయంలో అనేక మంది రైతుల దగ్గర డబ్బులు తీసుకున్నట్టు సమాచారం హుస్నాబాద్ పట్టణంలోని ఓ మాజీ ప్రజా ప్రతినిధి వద్ద వారి తండ్రి చనిపోతే డబ్బులు డిమాండ్ చేసినట్టుగా మన అందినసమాచారం అయితే సదరు ఏవో ను ఎవరు కాపాడుతున్నారు ఇందులో ఎవరి హస్తాలు ఉన్నాయి అనే ప్రశ్న ప్రశ్న గానే మిగిలిపోతుంది. అంతేకాకుండా టి ఆర్ లకు సంబంధించి ఉమ్మాపూర్ క్లస్టర్ లో రైతు కేటాయించిన టి ఆర్ లో సంతకం మిర్జాపూర్ ఏఈఓ సంతకాన్ని ఫోర్జరీ చేయడం జరిగింది. అయితే ఈ



సంతకాన్ని ఎవరు చేశారు అనే విషయం కూడాతెలియాల్సి ఉంది అంతే కాకుండా ఇందులో సుమారు 15 లక్షల వరకు చీటింగ్ జరిగినట్టుగా అంచనా అయితే ఇందులో దాదాపు నాలుగు పత్తి మిల్లులకు సంబంధాలు ఉన్నట్టుగా సమాచారం పత్తి మిల్లుల యజమానులు మరియు అధికారులు కుమ్మక్కై ఈ కుంభకోణానికి తెరలేపినట్టుగా సమాచారం ఇకనైనా అధికారులు మేల్కొని వ్యవసాయ శాఖలో జరుగుతున్న అవినీతిని కట్టడి చేసి ఎందుకు అధికారులపై చర్యలు తీసుకోవాలి ఇంకా రోజురోజుకు ఎన్ని విషయాలు బయటకు వస్తాయో వేచి చూడాల్సి ఉంది



## నుమాయిష్‌లో సింగరేణి సేవా సమితి స్టాల్‌కు ద్వితీయ బహుమతి

### సీఎండీ ఎన్.బలరామ్ అభినందనలు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 18: హైదరాబాద్ నాంపల్లిలో జరిగిన 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (నుమాయిష్) లో సింగరేణి సేవా సమితి ఏర్పాటు చేసిన మహిళా శక్తి మార్కెట్ స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్కు ద్వితీయ బహుమతి లభించింది. నుమాయిష్ లో మొత్తం 2200కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేయగా ఇందులో ప్రభుత్వ విభాగంలో సింగరేణి సేవా సమితి స్టాల్కు బహుమతి లభించింది. సోమవారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వాహకులు బహుమతులు ప్రదానం చేశారు. స్టాల్ డెకరేషన్, వస్తు విక్రయాలు జరుగుతున్న తీరు, సందర్శకుల అభిప్రాయాలు తదితర అంశాలను పరిశీలించిన న్యాయ నిర్ణేతలు ఉత్తమ స్టాల్స్ ఎంపిక చేసినట్లు సొసైటీ నిర్వాహకులు వెల్లడించారు. నుమాయిష్ లో ప్రదానం చేసిన బహుమతిని ఈడీ (మార్కెటింగ్), జీఎం(కో ఆర్డినేషన్), సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు ఎస్డి.ఎం.సుభానీ, పీఆర్వో , సేవా సమితి కో ఆర్డినేటింగ్ ఆఫీసర్ శ్రీకాంత్ లు సీఎండీ ఎన్.బలరామ్కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ సింగరేణి స్టాల్కు బహుమతి ద్వారా గుర్తింపు రావడం అభినందనీయమన్నారు. సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లోనూ మహిళల స్వయం ఉపాధి కోసం సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణలు అందజేస్తున్నామన్నారు. అలాగే స్వయంగా యూనిట్లు ఏర్పాటు చేసుకున్న మహిళల వస్తువులను విక్రయించేందుకు వీలుగా హైదరాబాద్ నుమాయిష్ లో ప్రతీ ఏటా స్టాల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇదే కాకుండా ఉప్పల్ శిల్పారామంలోనూ సేవా సమితి స్టాల్ ద్వారా సేవా ఉత్పత్తులను విక్రయించేందుకు అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగ యువతీ యువకులకు కూడా సంస్థ తరఫున వృత్తి శిక్షణలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

45 రోజుల పాటు సాగిన నుమాయిష్ లో సింగరేణిని లోని 10 ఏరియాలకు చెందిన మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపు 6 లక్షలకు పైగా విలువ చేసే క్లాత్ బ్యాగులు, జ్యూట్ బ్యాగ్లు, మగ్గంపై తయారీ చేసిన ఉత్పత్తులను విక్రయించారు. తమకు గత 20 ఏళ్లుగా నుమాయిష్ లో స్టాల్స్, హైదరాబాద్ లో వసతి ఏర్పాటు చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి సేవా సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎమ్మెల్సీగా ప్రసన్న హరికృష్ణను గెలిపిద్దాం

### మాజీ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణకు దళిత సంఘాల మద్దతు

వాయిస్ టుడేప్రతినిధి ఫిబ్రవరి 19 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని ఈరోజు విలేకర్ల సమావేశంలో దళిత సంఘంనాయకులు మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎన్నికలలో కరీంనగర్ నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పలువురు దళిత, బహుజన సంఘాలనాయకులుపిలుపునిచ్చారుఈ మేరకు వారు మంగళవారం రోజున హుస్నాబాద్ లోని ఒక ప్రైవేట్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి ప్రసన్న హరికృష్ణ గౌడ్ విజయం కోసం హుస్నాబాద్ నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ ఏకం కావాలని అన్నారు. అగ్రవర్ణాలకు, అణగారిన వర్గాలకు జరుగుతున్న పోరాటంగా ఎన్నికలను గుర్తించాలని అన్నారు. విద్యా వ్యాపార రంగాలలో కోట్ల రూపాయల దండుకున్న దళారులు ఓట్ల కోసం తిరుగుతున్నారని, పట్టభద్రులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. అపార విద్యావేత్తగా, జ్ఞానిగా పేరుపొందిన ప్రసన్న హరికృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో బీసీ సంఘాల రాష్ట్ర నాయకులు కోయడ కొమురయ్య, దళిత సంఘాల నాయకులు లింగాల సాయన్న కండ సుధాకర్, అరసం రాష్ట్ర సభ్యులు వడ్డేపల్లి మల్లేశం, బీఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, మారపల్లి సుధాకర్, తాళ్లపల్లి వెంకటేష్ గౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్ల వెంకటస్వామి మాదిగ, మొలుగూరి సునీత మాదిగ, డా. పోలు సుధాకర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు 20 రూపాయలకు డైట్ చార్జీలు పెంచాలి

### ప్రభుత్వ హైస్కూల్లో స్థానిక సమస్యలు పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి 18: స్థానిక కొత్తగూడెం పట్టణ కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద నాగకృష్ణ అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యకర్తల సమావేశంలో జిల్లా కార్యదర్శి బయ్యా అభిమన్యు మాట్లాడుతూ ప్రభుత్వ హైస్కూల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు డైట్ చార్జీలు కేవలం రోజుకి 8 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు అన్నారు.ఈ ఎనిమిది రూపాయలతో విద్యార్థులకు ఏమాత్రం నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. కావున ప్రభుత్వం శారీరకంగా ఎదిగేటువంటి దశలో ఉన్నటువంటి విద్యార్థులకు సరైన పౌష్టికమైన విలువలు కలిగినటువంటి ఆహారం అందించకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసి స్వచ్ఛమైనటువంటి తాగునీరు అందే విధంగా విద్యార్థులు చూడాలన్నారు. ప్రభుత్వమే పాఠశాలకు విద్యార్థులకు సరిపడినటువంటి మైదాన ప్రాంతం కూడా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలన్నారు. అలాగే పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం పూట స్టడీ అవర్స్ సందర్భంగా స్నాక్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్, అఖిల్, సాయి జిల్లా కమిటీ సభ్యులు వంక అఖిల్, పి.పవన్, ఉదయ్ పాల్గొన్నారు.